ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
లైన్ బ్లాకులు
సకాలంలో చేయబడును
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 247 | విజయవాడ, మార్చి 20, 1963 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

కాఫీ, టీ, మందులపై ఒకేదఫా అమ్మకం పన్ను విధింపు

ధాన్యం, బియ్యం, వంటచెఱకు, కలపలపై ద్విముఖమైన పన్ను వేయదగునని డాక్టర్ లోకనాథన్ సిఫారసు

"డీసిల్ ఆయిలుపై లీటర్‌కు అదనంగా రెండు నయాపైసలు పన్ను విధించాలి"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

కాఫీ, టీ, మందులు, పాలతో తయారైన ఆహారపదార్థాలు, ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు మొదలైన 23 వస్తువులపై ఒకే దఫా అమ్మకంపన్ను విధించాలని డాక్టర్ పి.ఎస్. లోకనాథన్ తన నివేదికలో ఆంధ్ర ప్రభుత్వానికి సూచించారు.

ధాన్యం, బియ్యం, వంటచెరకు, కలప మొదలైన వాటిపై ద్విముఖమైన అమ్మకం పన్ను విధించాలని ఆయన సూచించారు.

శ్రీ లోకనాథన్ నివేదికను నేడు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీకి సమర్పించారు.

రాష్ట్రంలోని అమ్మకం పన్ను వ్యవస్థను పరిశీలించి, దాని విధానాలు మార్చడానికి సూచనలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ రిసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ లోకనాథన్‌ను కోరింది

ఆయన ఇంకా ఈ క్రింది సూచనలు చేశారు:

"రెండు లక్షలు, అంతకు మించిన టర్నోవరుగల వ్యాపారం చేసిన వర్తకుల విషయంలో పన్ను వేయదగిన మొత్తంపై నూటికి 25 పంతులు అదనంగా పన్ను విధించాలి.

"చెరకును మొదటిసారి కొన్నప్పుడు నూటికి మూడు వంతుల చొప్పున ఒకేదఫా పన్ను వేయాలి.

"కల్లు, నీరాలను అమ్మకం పన్ను నుంచి చేసిన మినహాయింపును రద్దు చేయాలి

"డీసిల్ ఆయిలుపై అమ్మకం పన్నును లీటర్‌కు అయిదు నయాపైసల నుంచి ఏడు నయాపైసలకు పెంచాలి."

చిన్నతరహా వ్యాపారులు అక్కౌంట్లు నిర్వహించడానికి సులభమైన పద్ధతి రూపొందించ బడింది. పన్నుల విధానానికి సంబంధించిన విషయంలో ఈ క్రింది సిఫార్సులు చేశారు.

1. అమ్మకంపన్ను రేట్లను నిర్ణయించేటప్పుడు, పొరుగు రాష్ట్రాలనుంచి వచ్చే సరుకుల విషయంలో అక్కడి పన్ను రేట్లను కూడా పరిగణనలోకి తీసుకొనాలని, వ్యాపారం మందగించకుండాను, దొంగరవాణా జరుగకుండాను ఈ చర్య అవసరమని కమిటీ సిఫార్సు చేసింది.

2 రాష్ట్రంలోని అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తున్నదని, దీనికి బదులుగా అదనపు ఎక్సైజ్ సుంకాన్ని ప్రవేశపెట్టాలి.

3 వస్తువులపై విధించిన పన్నును అరు

[మిగతా 8 వ కాలంలో]

శ్రీ టి. టి. కె నాయకత్వాన ప్రతినిధివర్గం

త్వరలో అమెరికా, బ్రిటన్‌లకు ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి— 19 ఆర్థిక రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గాన్ని అమెరికా, బ్రిటన్‌లకు పంపాలని తలపెట్టినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు రాజ్యసభలో శ్రీ జి. మార్ హారికి తెలియజేశారు.

రక్షణ పరికరాలు సేకరించే విషయమై అక్కడ వివిధ ప్రతినిధివర్గాలతో జరుపుతున్న చర్చలలో ఈ ప్రతినిధివర్గం పాల్గొంటుందని ఆయన వివరించారు.

నివేదిక అసెంబ్లీకి సమర్పణ

రాష్ట్రంలో జాయింట్ కలెక్టర్ పదవుల రద్దు

హైద్రాబాద్, విశాఖ జిల్లాలు వినహాయిస్తూ మంత్రివర్గం నిర్ణయించినట్టు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

హైదరాబాద్, విశాఖపట్నం జిల్లాలలో మినహా మిగిలిన జిల్లాలన్నింటిలో జాయింట్ కలెక్టర్ పదవులను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొన్నట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రస్తుతం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో మాత్రమే జాయింట్ కలెక్టర్‌లు వున్నారని ఆ ప్రతినిధి వివరించారు.

జాతీయ రక్షణ నిధికి రాష్ట్రంలో 4 కోట్ల రూపాయలకు పైగా వసూలు

జాతీయ రక్షణ నిధికి రాష్ట్రంలో ఇప్పటి వరకు 4 కోట్లరూపాయలపైగానగదు, 74 వేల గ్రాముల బంగారం వసూలైనదని కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు.

తుంగభద్ర స్టీల్ ప్రాజెక్టువారు కెనరా బ్యాంకి నుంచి తీసుకున్న 20 లక్షల రూపాయల ఋణానికి ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్ర ప్రభుత్వాలు చెరి పది లక్షల రూపాయలకు హామీ వుండగలవని ఆ ప్రతినిధి వెల్లడించారు.

తెనాలి మునిసిపాలిటీవారు చెరువు ప్రాంతంలో మార్కెట్ నిర్మించే నిమిత్తం జీవిత భీమాసంస్థ నుంచి తీసుకొనే పది లక్షల రూపాయల ఋణానికి హామీ వుండడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఋణం

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి తరపున ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకివారు రిజర్వు బ్యాంకి నుంచి కోటి రూపాయల ఋణం తీసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ వుంటుంది.

సహకార పరపతి సంఘాలకు, చెరకు ఉత్పత్తి చేస్తున్న రైతులకు అమ్మోనియం సల్ఫేట్‌ను ఆ మిల్లుల ద్వారా పంపిణీ చేయవలెనని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతకు ముందు ఈ ఎరువులను సహకార సంఘాల ద్వారా సరఫరా చేస్తున్నారు.

మంత్రులపై ఆరోపణలు

దర్యాప్తు విషయమై ఆలోచిస్తున్నట్టు నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19— కొంతమంది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమంత్రులపై వచ్చిన "తీవ్రమైన ఆరోపణలను" గురించి దర్యాప్తు జరపడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తారా అని శ్రీ ఎ. బి. వాజ్‌పాయి నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూను ప్రశ్నించారు.

ఈ విషయమై తాను తీవ్రంగా ఆలోచిస్తున్నానని, ఎట్టి చర్యలు తీసుకొనవలెనన్న విషయమై ఒక నిర్ణయం తీసుకొనే ముందు ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించవలసి వున్నదని ప్రధాని నెహ్రూ సమాధానమిచ్చారు.

ఈ విషయమై ఇప్పటివరకు తగిన సమాచారం అందలేదని ఆయన చెప్పారు.

కలకత్తా వ్యాపార సంస్థ అక్కౌంట్ పుస్తకాలలో కేంద్ర మంత్రులకు చేట్టి వున్నట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభమైనదా? ఆ వివేదిక ప్రభుత్వానికి ఎప్పుడు అందవచ్చునని శ్రీ ఎం. పి. భార్గవా ప్రశ్నించారు.

ఈ విషయమై ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదని విదేశాంగ శాఖ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ సమాధానమిచ్చారు. కొంత సమాచారం కోసం ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని ఆయన తెలియజేశారు.

అవ్యాపార సంస్థపై దర్యాప్తు జరగాలని ప్రధాని నెహ్రూ ప్రకటన చేసిన తర్వాత ఆ సంస్థకు అభ్రకాన్ని పోలెండ్‌కు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిందా అని శ్రీ భార్గవ ప్రశ్నించగా "ఈ క్షణంలో నేను సమాధానం చెప్పజాలను" అని శ్రీ దినేష్‌సింగ్ బదులు చెప్పారు.

వస్తు వినిమయ ప్రతిపాదికపై పోలెండ్ నుంచి యంత్రాలను దిగుమతి చేసుకొనే హక్కు ఆ కంపెనీకి వున్నదీ లేనిదీ ధ్రువపరచలేనని మంత్రి చెప్పారు.

ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. మెహతా మార్చి 18 వ తేదీన మద్రాసులో మాట్లాడుతూ, యాభై లక్షల రూపాయల విలువగల ముతక ఖాదీ వస్త్రాలను ఈ సంవత్సరం అమెరికాకు ఎగుమతి చేయనున్నట్టు తెలియజేశారు.



ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనర్‌గా నియుక్తులైన సర్ కేమ్స్ ప్రిమ్ సోల్జేతన్నట్టు అధికార పత్రాలను రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు సమర్పిస్తున్నప్పటి చిత్రం

పాక్—చైనా సరిహద్దు ఒడంబడిక

ఇండియా పంపిన నిరసనకు సమాధానం రాలేదట

న్యూఢిల్లీ, మార్చి 19— ఇటీవల జరిగిన చైనా, పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడికకు భారత ప్రభుత్వం కరాచీకి నిరసన తెలియజేసిందని, ఈ నిరసనకు ఇంతవరకు సమాధానం రాలేదని నేడు రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్, శ్రీ జైపురియా ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

మరికొన్ని ఆయుధ కర్మాగారాలు

నెలకొల్పాలని తలపెట్టినట్టు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19— ఇండియా రక్షణ పరికరాల ఉత్పత్తి పెంపుదలకు సోవియట్ రష్యా సహాయాన్ని గురించి శ్రీ ఆర్. ఎస్. కాకతి నేడు రాజ్యసభలో రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్యను ప్రశ్నించారు.

ప్రభుత్వ యత్నం దృష్ట్యా ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వజాలనని మంత్రి బదులు చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో కొత్తగా ఆయుధ కర్మాగారాలు స్థాపించాలని ప్రభుత్వం తలపెట్టినట్టు శ్రీ అబ్దుల్ ఘనికి మంత్రి తెలియజేశారు.

అయితే, అవి నెలకొల్పబడే ప్రాంతాలను మాత్రం ఆయన తెలియజేయలేదు.

నాగార్జునసాగర్ మొదటి దశ 1970 నాటికి పూర్తి కావచ్చునట

సకాలంలో నిధులను కేటాయించలేక పోవడమే ఈ జాప్యానికి కారణమని అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

నాగార్జునసాగర్ మొదటి దశ 1970 లేక 1971 నాటికి పూర్తి కావచ్చునని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇరిగేషన్ మంత్రి తరఫున శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆ ప్రాజెక్టుకు సకాలంలో నిధులను కేటాయించలేక పోవడమే ఈ జాప్యానికి కారణమని ఆయన అన్నారు.

ఆ ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం నిధులను ఎంత త్వరలో సమకూర్చగలమన్న సమస్యపై అది పూర్తి కావడం ఆధారపడి వున్నదని శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

అసలు అంచనాల ప్రకారం తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి కావలసి వున్నదని ఆయన అన్నారు. అప్పుడు నాగార్జునసాగర్ మొదటిదశ పూర్తి కావడానికి 91 కోట్ల రూపాయలు అవసరమని అంచనా వేయడం జరిగిందని ఆయన అన్నారు. తర్వాత అంచనాలు 140 కోట్ల రూపాయలకు పెరిగినవనికూడా ఆయన వెల్లడించారు.

ఏమైనప్పటికీ దానికి నిధులను సకాలంలో సమకూర్చనందువల్లనే ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదని శ్రీ బలరామ రెడ్డి చెప్పారు.

ప్రాజెక్టు మొదటి దశ పూర్తి అయ్యేసరికి నాగార్జునసాగర్ ఆనకట్ట 546 అడుగుల ఎత్తు వరకు నిర్మించబడం జరుగుతుందని ఆయన అన్నారు ఇది పూర్తి అయిన తర్వాత రెండవ దశలో 44 అడుగుల స్పిల్ గేట్‌ల నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు.

ఖోస్లా కమిటి సిఫారసుల ప్రకారం ఆనకట్ట మొత్తం ఎత్తు 590 అడుగులు వుంటుందని ఆయన వెల్లడించారు.

నాగార్జునసాగర్ మొదటి దశ క్రింద గుంటూరు జిల్లాలో పలనాడు, సత్తెనపల్లి, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, వినుకొండ, ఒంగోలు తాలూకాలను, కర్నూలు జిల్లాలో మార్కాపూర్ తాలూకాకు, నెల్లూరు జిల్లాలో గుడ్లూరు తాలూకాకు నీరు అందుతుందని ఆయన వెల్లడించారు

రెండవ దశ నిర్మాణం పూర్తి అయిన తర్వాత నెల్లూరు జిల్లాలో పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి, కావలి, ఆత్మకూరు, కోవూరు తాలూకాలకు నీరు లభ్యం కాగలదని ఆయన అన్నారు.

వీటితోపాటు ఈ ప్రాజెక్టు ఎడమవైపు కాల్వక్రింద నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో కొంతభూమి సాగులోకి రాగలదని ఆయన వివరించారు.

రెండవ పంటకు వినియోగించే నిమిత్తం నాగార్జునసాగర్ నుంచి కృష్ణా బ్రాంచ్‌కు మూడువేల క్యూసెక్కుల నీటిని వదలగలమని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రశ్నకు ఇరిగేషన్ మంత్రి తరఫున శ్రీ బలరామరెడ్డి సమాధానమిచ్చారు.

బంగారం లేకుండా జీవించవచ్చును కాని బానిసలుగా మాత్రం జీవించలేము

[3 వ కాలం తరువాయి]

నుంచి ఆయిలు శాతానికి తగ్గించాలని సిఫార్సు చేసింది.

4. 40 వేల రూపాయల టర్నోవర్ గల హోటళ్ళపై రెండు శాతం, అంతకు పైబడిన హోటళ్ళపై మూడు శాతం పన్ను విధించాలని సిఫార్సు చేసింది.

టాక్సు రేట్లను 'స్లాబ్' ప్రాతిపదికపై వర్తింపజేయాలన్నారు.

5. నాణ్యత ప్రకటనలో పేర్కొనబడిన ఉప ఉత్పత్తులపై ఒక శాతం పన్ను విధించాలి.

క్యూబాలో కమ్యూనిజం నిరోధానికి అమెరికా తీవ్రచర్యలు

తాము దానిని అన్నివిధాల దిగ్బంధం చేయగలమని ప్రెసిడెంట్ కెనెడీ స్పష్టీకరణ

వాషింగ్టన్ (కోస్టరికా) మార్చి 19—

క్యూబాలోకి ఏజెంట్ల రూపంలో కాని, డబ్బు రూపంలో కాని, ప్రచార రూపంలో కాని కమ్యూనిస్టు విధ్వంస చర్యలు వ్యాపించకుండా అమెరికన్ స్వేచ్ఛా రాజ్యాలు క్యూబాను దిగ్బంధం చేయగలవని ప్రెసిడెంటు కెనెడీ నిన్న ఇక్కడ చెప్పారు.

మధ్య అమెరికాలోని ఆరు రాజ్యాధినేతల సమావేశంలో ప్రసంగిస్తూ లాటిన్ అమెరికన్ దేశాల జీవన ప్రమాణం పెరగడానికి అమెరికన్ సహాయం మాత్రమే సరిపోదని, ఆ దేశాల సంపదను పాలకవర్గం సద్వినియోగం చేయడంద్వారా ప్రజల స్థితిగతులు మెరుగుపడగలవని ఆయన ఉద్ఘాటించారు.

ఆ దేశాలలో వస్తువుల ధరలను స్థిరీకరించడానికి ఆ దేశాలతో ఒప్పందాలు చేసుకొనడానికి తాను సిద్ధంగా వున్నానని కెనెడీ చెప్పారు.

అమెరికా ఖండంలోకి క్యూబన్ విధ్వంసక తర్యలను అరికట్టడానికి ఆయన నిర్దుష్టమైన ప్రతిపాదనలు చేయలేదుకాని క్యూబా చుట్టూ నిర్మించే గోడ బెర్లిన్‌లో నిర్మించిన గోడ వంటిది కాదని, "తమ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను పరిరక్షించుకొనడానికి దృఢచిత్తయుతులైన మానవులతో గట్టిగోడ నిర్మించగలమని ఉద్ఘాటించారు.

కారిబియన్‌లో కొన్ని దేశాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందుతున్న ఈ తరుణంలో క్యూబన్ ప్రజలు కొత్త సామ్రాజ్య వాదానికి తలవొగ్గవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

ఆ సామ్రాజ్యవాదం ఈ ఖండంలో ఎన్నడూ కనివినీ ఎరుగని హింసాత్మకమైన దనీ, శక్తివంతమైనదనీ, ప్రమాదభరితమైనదని ఆయన అన్నారు.

క్యూబాలోని తన "కీలు బొమ్మల" ద్వారా సోవియెట్ యూనియన్ మొత్తం క్యూబన్ జాతిని తమ సామ్రాజ్యంలో ఇముడ్చుకొన్నదని ప్రెసిడెంట్ కెనెడీ విమర్శించారు.

రష్యా అమెరికా ఖండంలోనే ప్రవేశించబోతున్నదని ఆయన అన్నారు.

ఈ ఖండంలో తమ పలుకుబడిని పెంచుకొనడానికి సోవియెట్ యూనియన్ చేస్తున్న యత్నాలను దృఢ సంకల్పంతో ఎదుర్కొనగలమని ఆయన ఉద్ఘాటించారు. తమ రక్తం ధారవోసి సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని అమెరికన్ ప్రజలు సునాయాసంగా వదులుకొనజాలరని ఆయన అన్నారు.

ఆ మహాసభ లక్ష్యాలను కెనెడీ ఈక్రింది విధంగా వివరించారు:

1. స్వాతంత్ర్య పరిరక్షణ 2. స్వేచ్ఛను విస్తరింపచేయడం 3. ప్రజల జీవన ప్రమాణాలను సాధ్యమైనంత ఉన్నత స్థాయికి పెంపొందించడం.

ప్రెసిడెంట్ కెనెడీ అక్కడకు రావడానికి ముందువారంపాటు ప్రదర్శకులు కెనెడీ వ్యతిరేక ప్రదర్శనలు జరపడానికి యత్నించారు వారిని పోలీసులు చెదరగొట్టారు. ఆ సందర్భంలో అరుగురు అరెస్టు చేయబడ్డారు.

దక్షిణాదిలో విద్యుచ్ఛక్తి గ్రిడ్

ప్రస్తుతం నిధుల కొరతవల్ల ఆంధ్రప్రదేశ్ చేరడంలేదని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19—

విద్యుచ్ఛక్తి సరఫరాకై ఏర్పడనున్న సూపర్‌గ్రిడ్‌లో, ప్రస్తుతానికి తగినన్ని నిధులు లేనందువల్ల, ఆంధ్రప్రదేశ్ చేరడం లేదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి తరఫున వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నేడు శాసన సభలో తెలియజేశారు.

ఈ సూపర్‌గ్రిడ్‌ను దక్షిణాదిలో విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు మంత్రి సమాధాన మిస్తూ ఈ గ్రిడ్‌లో చేరడంవల్ల అనేక సదుపాయాలు కలుగగలవని దక్షిణాదిలో అన్ని రాష్ట్రాలలో గల విద్యుచ్ఛక్తి అవసరాలను కొంతవరకు తీర్చుకొనడానికి అవకాశ మేర్పడగలదని తెలియజేశారు.

శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కృష్ణా బ్రాంచ్ క్రింద సాగులో వున్న రెండవ పంటకు 3 వేల క్యూసెక్కుల నీటిని అందజేయడానికి ప్రభుత్వం అనుమతింపగలదని చెప్పారు.

శ్రీ శ్రీనివాసరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, మూసీనది డామ్ కుడివైపున "కాంటర్ వెయిట్ సస్పెన్షన్ బోల్టు" వారి నిటిలో పడినందువల్ల కౌంటర్ వెయిట్ నిర్మితమైనదని, ఇందువల్ల 4 వేల రూపాయల నష్టం వచ్చినట్టు అంచనా వేశారని, ఏమైనప్పటికీ నీరు వృథాగా వెళుతుంటే పోవడం లేదని వివరించారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు శ్రీ బలరామరెడ్డి సమాధానమిస్తూ, విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లో చేరినట్లయితే రాష్ట్రానికి కొన్ని కోట్ల రూపాయలు ఆదా కాగలదని అన్నారు.

శ్రీ జి. రామారావు ప్రశ్నకు సమాధాన మిస్తూ సింగరాయపాలెంలోని బహుళార్థ సాధక సహకార సంఘంలో బ్లాక్‌మార్కెట్ జరుగుతున్నదని వచ్చిన ఆరోపణలను గురించి దర్యాప్తు జరిగిందని, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ తగు చర్యలు తీసుకున్నారని చెప్పారు.

లోకంతీరు

"అమ్మా! మన డాక్టర్ని యు. పి. పంపించేయాలమ్మా! అక్కడ డాక్టర్లు లేరట? ఈయన పాడు చేసే మందులు యిస్తాడు!"

1963 మార్చి 20 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ నవమి
నవమి: ఉ॥ 6 39
పూర్వాషాఢ: వ॥ 12-43
వర్జ్యం: రా॥ 8-43 నుంచి 10-19 వరకు

1963 మార్చి 21 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ దశమి
దశమి: ఉ॥ 6-19
ఏకాదశి: తె॥ 5-8
ఉత్తరాషాఢ: వ॥ 12-47
వర్జ్యం: సా॥ 4-43 నుంచి 6-16 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అధికార భాష

ఇంగ్లీషు స్థానంలో హిందీని క్రమంగా ప్రవేశ పెట్టే బిల్లు తయారైనదని, దాన్ని త్వరలో కేంద్ర మంత్రివర్గం పరిశీలిస్తుందని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మొన్న తెలిపారు. 1965 తరవాత కూడా అధికార వ్యవహారాల నిమిత్తం ఇంగ్లీషును అసోసియేట్ భాషగా కొనసాగించగలమని ప్రధాని నెహ్రూ, హోం మంత్రి శ్రీ శాస్త్రి పెక్కుసార్లు వాగ్దానం చేశారు. హిందీని ఒక్కసారిగా కాక, క్రమక్రమంగా మాత్రమే ప్రవేశ పెట్టగలమని శ్రీ శాస్త్రి చేసిన ప్రకటన ఈ వాగ్దానానికి అనుగుణంగానే వున్నది.

హిందీని క్రమంగా ప్రవేశ పెట్టినంత మాత్రాన, ఇంగ్లీషును క్రమంగా తొలగించి వేయవలసిన అవసరం లేదు. హిందీతోపాటు ఇంగ్లీషు కూడా అధికార భాషగా కొనసాగవచ్చును. నాన్ - హిందీ భాషలవారు కోరేవరకు ఇంగ్లీషును కొనసాగించగలమని సయితం ప్రధాని చెప్పి వున్నారు. ఇప్పుడు తయారైన బిల్లు ముసాయిదా వివరాలను శ్రీ శాస్త్రి వెల్లడించలేదు గాని, 1965 తరవాత కూడా ఇంగ్లీషుకు నిరవధికంగా అధికార భాషా ప్రతిపత్తిని కొనసాగించగల విధంగా వుండగలదని ఆశించవచ్చు. ఆ విధంగా వున్నప్పుడే నాన్-హిందీ భాషల వారికి, ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాల వారికి న్యాయం చేసినట్టు కాగలదు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి న్యూఢిల్లీలో హిందీ పత్రికార్ సంఘం వార్షిక సభలో పేర్కొన్నట్టు హిందీపై దక్షిణ రాష్ట్రాలలో ద్వేషమేమీ లేదు. హిందీ భాషా దురభిమానుల ఎత్తుగడలనే దక్షిణాది వారు ఏవగించుకుంటున్నారు. ఇటీవల పార్లమెంటులో రాష్ట్రపతి మొదట ఇంగ్లీషులో ప్రసంగించినందుకు నిరసనగా అయిదుగురు సభ్యులు వాకౌట్ చేశారు. ఇది పార్లమెంటు సంప్రదాయాలకు, రాష్ట్రపతి పట్ల గౌరవ మర్యాదలకు భంగకరంగా వుండడమే కాక, ఆ సభ్యుల హిందీ దురభిమానాన్ని తెలియజేస్తున్నది. ఇంగ్లీషు అధికార భాషగా వుండగానే హిందీ వాదుల ప్రవర్తన ఈ విధంగా వుంటే, ఇక అది అధికార భాషగా లేని పరిస్థితిలో వారి దురభిమానం ఎంతగా మితిమీరి పోగలదో ఊహించుకొనవచ్చు.

హిందీ దేశభాష అయిన మాట నిజమే గాని అది అధిక సంఖ్యాకుల భాషకాదు. కనీసం ఇంగ్లీషువలె విస్తృతంగా, సమగ్రంగా అభివృద్ధి చెందిన భాష కూడా కాదు. దానిని ఉన్నట్టుండి మొత్తం దేశానికి అంటగట్టవలెనని హిందీ వాదుల తహతహ. దీనివల్ల హిందీ మాతృభాష కాని వారికి జరగగల అపకారాన్ని వారు గుర్తించడంలేదు. ఇంగ్లీషు భాషా సంపర్కంవల్ల ఒక నూరేళ్లుగా ఈ దేశంలో ప్రవర్ధిల్లిన సత్సంప్రదాయాలను వారు గమనించడం లేదు.

కొత్తగా ప్రవేశ పెట్టనున్న బిల్లు హిందీ, నాన్-హిందీ ప్రాంతాల వారందరికి సంతృప్తికరంగా వుండగలదని తాము ఆశిస్తున్నట్టు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు. హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టినా, ఇంగ్లీషును కూడా కాలపరిమితి లేకుండా కొనసాగించడానికి అవకాశ మివ్వగల రీతిగా రూపొందిన నాడే ఆ బిల్లు హిందీ భాషీయులకు సంతృప్తి నివ్వగలదు. అధికార భాష విషయంలో తమకు అన్యాయం, అపకారం జరగగలదేమోనని దక్షిణ రాష్ట్రాలవారు పెట్టుకొన్న అనుమానాలను తొలగించడానికి ఆలస్యం లేకుండా ఆ బిల్లును ప్రవేశపెట్టడం అవసరం.

భారతీయ నౌకా వాణిజ్య సంస్థ

ఇండియా, అమెరికాల మధ్య సరకుల రవాణాకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19— ఈ సంవత్సరం ఏప్రిల్ లేక మే నెలలో ఇండియా అమెరికాల మధ్య నౌకల ద్వారా సరకుల రవాణా సర్వీసును ప్రారంభించాలని భారతీయ నౌకా వాణిజ్య సంస్థలపెట్టినట్టు కేంద్ర నౌకా వాణిజ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, ఈ సర్వీసు నిమిత్తం విశాఖపట్నంలోని హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నౌకలు తయారవుతున్నవని చెప్పారు.

మొదట ఒక నౌకతో ఈ సర్వీసు ప్రారంభమౌతుందని తరువాత క్రమంగా మరి అయిదు నౌకలను ప్రవేశపెట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

అల్జీరియాలో ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్ష

మొరాకో నిరసన

రాబట్. మార్చి 19— అల్జీరియాలోని హోగ్గార్ పర్వత ప్రాంతంలో ఫ్రాన్సు నిన్న అణ్వస్త్ర పరీక్ష జరిపిందని వచ్చిన వార్తను పురస్కరించుకొని మొరాకో ప్రభుత్వం పారిస్‌కు నిరసన లేఖ పంపినట్టు ఇక్కడి రాజప్రసాదం నుంచి నిన్న రాత్రి ప్రకటన వెలువడింది.

ఆఫ్రికాలోను, ప్రత్యేకించి పశ్చిమ అరబ్ ప్రాంతంలోను, ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలను జరపడం సముచితం కాదని నిరసన తెలియజేస్తూ, రాబట్‌లోని ఫ్రెంచి దౌత్య ప్రతినిధికి ఒక లేఖ అందజేయ వలసిందిగా రాజు హసన్ తన విదేశాంగ మంత్రిని ఆదేశించినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఫ్రాన్సు నిన్న జరిపిన అణ్వస్త్ర పరీక్షను గురించి అల్జీరియా ప్రధాని అహమ్మద్ బెన్ బెల్లాతో ఫోనులో చర్చించారని తెలియవచ్చింది.

పాకిస్తాన్ రాజ్యాంగం

ఇస్లాం మతానుగుణంగా వుండగలదని పాక్ మంత్రి ప్రకటన

ఢాకా, మార్చి 19—పాక్ ప్రజల ఆధ్యాత్మిక దృక్పథాన్ని ప్రతిబింబించని విధంగా రాజ్యాంగాన్ని రూపొందించడం జరుగదని అట్టి రాజ్యాంగాన్ని ఈ దేశంలో ఎవరూ ఆమోదించరని నేషనల్ అసెంబ్లీలో పాకిస్తాన్ న్యాయ శాఖ మంత్రి శ్రీ ఖుర్షీద్ అహమ్మద్ నిన్న ప్రకటించారు.

ఇస్లాం మతానుసారంగా ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని, సమానత్వం, సాంఘిక న్యాయాలను పాటించడం ఇక్కడి ప్రభుత్వ విధానమని ఆయనన్నారు.

ఇస్లాం మత సూత్రాలను అమలపరిస్తూ పాక్ పౌరులు తమ జీవితాలను తీర్చి దిద్దుకొనాలని, ఈ విషయంలో పాక్ రాజ్యాంగంలో తగు ప్రత్యేకతలు కలుగ జేయబడగలవని ఆయన తెలిపారు.

రక్షణ శక్తి పెంపుదలలో ప్రైవేటు రంగం తోడ్పాటు

స్వీకారానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని మంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19—

దేశ రక్షణపాటవాన్ని పెంపొందించడంలో ప్రైవేటు రంగం సహకారం స్వీకరించడానికి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

శ్రీ చవాన్ నిన్న ఇక్కడ భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య వారు ఏర్పాటు చేసిన విందులో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. ప్రైవేట్ రంగం రక్షణకృషిలో రెండు విధాలుగా పాలు పంచుకోవచ్చని ఆయన అన్నారు. రక్షణ కృషిలో పాల్గొనడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలు విస్తృతం అవడం మూలంగా, తాముకూడా రక్షణ కృషిలో పాలుపంచుకొన్నందుకు ప్రైవేట్ రంగానికి సంతృప్తి కలుగుతుందని శ్రీ చవాన్ అన్నారు. అత్యయిక పరిస్థితిలో రక్షణావసరాలను తీర్చడంలో తాము సంసిద్ధంగా వున్నట్టు పరిగణింప వచ్చని విశదీకరించారు.

అభివృద్ధి చెందిన దేశాలలో కూడా రక్షణావసరాలకు వలసిన పారిశ్రామికాభివృద్ధి దీర్ఘకాలిక పద్ధతిలో జరుపుకొంటూనని వివరిస్తూ, ఆ పద్ధతిలో ఇండియా ఇప్పుడు ప్రథమ దశలో వున్నదని శ్రీ చవాన్ అన్నారు.

ఆర్థికాభివృద్ధికి శాంతియుత వాతావరణం అవసరమనేది నిస్సంశయమని, చైనా దురాక్రమణ దృష్ట్యా ఆసన్నమైన క్లిష్ట పరిస్థితి ద్వారా మన అభివృద్ధిని విస్తృత పరచుకొనే అవకాశం కలిగిందని ఆయన అన్నారు. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల ద్వారా సాధించిన ప్రగతి, ఈ కొత్త సవాలును ఎదుర్కొన గలమనే వజ్ర సంకల్పాన్ని కలుగజేసిందని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ అట్లీన్‌సన్ మృతి

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 19— ఢిల్లీలోని ప్రముఖ పత్రికా రచయిత, లండన్ 'డెయిలీ మెయిల్' విలేకరి శ్రీ లారెన్స్ పి. ఆకిన్‌సన్ మృతదేహాన్ని నేడిక్కడ ఖననం చేశారు.

శ్రీ ఆకిన్‌సన్ తన నివాసంలో చనిపోయి పడివుండగా సోమవారం వుదయం ఆయన నౌకరు కనుగొన్నాడు.

శ్రీ ఆకిన్‌సన్ ఆదివారం అర్ధరాత్రి పీకినికి చనుబడినట్టు పోలీసులద్వారా తెలుస్తున్నది. ఖనన సంస్కారానికి శ్రీ ఆకిన్‌సన్ మిత్రులు, ఢిల్లీ పత్రికా రచయితలు హాజరయ్యారు. వివిధ పత్రికా రచయితల సంఘాలు, వార్తా పత్రికలు, ఇండియా ప్రెస్ ఆసోసియేషన్, ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోల తరఫున ఆయన మృత దేహం పుష్పగుచ్ఛాలు వుంచారు.

అనుమానాస్పద పరిస్థితులలో శ్రీ ఆకిన్‌సన్ మృతి చెందినందుకు తన ఆందోళన వెలిబుచ్చుతూ కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఢిల్లీ పోలీసులకు ఒక సందేశం పంపుతూ, నిందితుల పట్ల వేగకు ప్రత్యేక కృషి చేయవలసిందిగా కోరారు.

రాజధానిలోనే నేర నిరోధానికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ శాస్త్రి ఢిల్లీ పోలీసులను కోరినట్టు తెలుస్తున్నది.

మదనపల్లిలో పన్నుల హెచ్చింపు

శాసనసభలో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19—మదనపల్లి మునిసిపాలిటీగా మార్పు చేసిన పలితంగా అక్కడ పన్నులను పునఃపరిశీలించి హెచ్చించడం జరిగిందని మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న శాసనసభలో తెలియజేశారు.

టాక్సు పేయర్ల సంఘం తరఫున ప్రతినిధివర్గం స్పెషల్ ఆఫీసరును కలుసుకుని పెంచిన పన్నులను గురించి తెలిపారని, స్పెషల్ ఆఫీసరు నివేదికను పంపిన తర్వాత మునిసిపల్ పరిపాలన శాఖ డైరెక్టరు తగు నిర్ణయం చేయగలరని మంత్రి వివరించారు

శ్రీ డి. సీతారామయ్య ప్రశ్నకు మంత్రిపై విదంగా సమాధాన మిచ్చారు.

శ్మశాన వాటికకు శవాన్ని తీసుకువెడుతున్న ఒక ఊరేగింపుపై స్రయివేటు బస్సు పడినందున ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలినట్టు, పాదె నుంచి శవం క్రిందపడి పోయినట్టు కొట్టాయం వార్త.

పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించాలనుకుంటున్నట్టు ఒక పాక్ దొంగ రవాణాదారుని బికనీర్‌వద్ద అరెస్టు చేశారు.

మార్షల్ షావాలి హైదరాబాద్ రాక

హైదరాబాద్, మార్చి 19— అష్టవిస్తార్ రాజు మామగారైన మార్షల్ సర్దార్ షావాలి, తన కుమారుడు ప్రిన్స్ అబ్దుల్ వాలి, కోడలు రాకుమారి బిలిక్విస్‌తో కలసి నేడు ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

దేగంపేట విమానాశ్రయంవద్ద సర్దార్ షావాలి బృందానికి బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు విమానాశ్రయం వద్ద మార్షల్ షావాలి బృందానికి స్వాగతం చెప్పారు.

అనంతరం మార్షల్ బృందం లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌కు కారులో వెళ్ళారు.

మార్షల్ షావాలి బృందం ఇక్కడ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, మక్కామసీద్ సందర్శించి సాయంకాలం బొంబాయి బయలుదేరి వెడతారు.

నాగ విద్రోహుల కార్యకలాపాలు

ఇటీవల కొంత అదుపులో వున్నట్టు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19—

కొన్ని నెలల క్రితం నాగ ప్రాంతంలోని మన సేనల సంఖ్య తగ్గినప్పుడు నాగ విద్రోహుల కార్యకలాపాలు అధికమైనవని, కాని ఇప్పుడు వారిని కొంత అదుపులో పెట్టడం జరిగిందని నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరించారు.

నాగ ప్రాంతంలో విద్రోహులు ఇటీవల మనుషులను ఎత్తుకు పోవడం అధికంగా జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఇప్పుడు ఫిజో కూడా నాగ విద్రోహుల నాయకుడుగా వ్యవహరించలేక పోతున్నాడని ఆయన అన్నారు.

అంతకుపూర్వం విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ శ్రీ బి. కె పి సిన్హా ప్రశ్నకు జవాబు చెబుతూ నాగవిద్రోహులకు చైనీయులనుంచి సహాయం లభిస్తున్నదో లేదో చెప్పడం కష్టమని అన్నారు.

వంద మంది గల సాయుధులైన ఒక నాగ జాతీయుల మూక ఇటీవల మణిపూర్‌లోనికి జొరబడిందని, మన గస్తీ సైనికులు ఎదుర్కొనగా వారు బర్మీస్ భూభాగంలోకి వెళ్ళిపోయారని శ్రీ ఎస్. సి. దేవ్ ప్రశ్నకు జవాబుగా ఉపమంత్రి తెలియజేశారు

బొగ్గు ఉత్పత్తుల నాణ్యం పెంపుదల

గనుల యజమానులకు శ్రీ మాలవీయ విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 19—కేంద్ర గనులు, ఇంధనాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ప్రయివేటు రంగంలో బొగ్గు పరిశ్రమ లక్ష్యాలను అధిగమించినప్పటికి, నాణ్యత మాత్రం పెరుగలేదని అన్నారు

భారతీయ మైనింగ్ సమాఖ్య స్వర్ణోత్సవానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ నాణ్యం పెంపుదల ఈ విషయంలో శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్పత్తి పెంపుదల వల్లనే లాభం లేదని అదితక్కువ ఖరీదులో వుండాలని ఆయన అన్నారు.

బొగ్గు పరిశ్రమకు ఎదురవుతున్న వివిధ సమస్యల దృష్ట్యా ప్రభుత్వం ఈ పరిశ్రమపట్ల అధిక శ్రద్ధ వహించవలసిన అవసరకలదని ఆయన చెప్పారు.

ఈ పరిశ్రమపట్ల తనకు పూర్తి సానుభూతి కలదని, ఇదే సమయంలో ఈ పరిశ్రమలో సాధించవలసిన అభివృద్ధి సాధించబడలేదని భావిస్తున్నానని ఆయన అన్నారు.

లక్నోలో జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలోని "మాతృదేవత విలాపు" అనే విభాగం ప్రజలలో విద్వేషాన్ని వ్యాపింపజేస్తున్నదనే కారణంతో దానిని తొలగించవలసి అధికారులు ఉత్తరువు చేసినట్టు వార్త.

అధిక లాభాలపై విధించిన పన్నులు

పెట్టుబడులు సమకూరడానికి తోడ్పడవని భారత వాణిజ్య మండలి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19—భారతీయ పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య నిన్న ఇక్కడ జరిపిన ముగింపు సమావేశంలో, దేశంలో పెట్టుబడి ఉత్పత్తులను పోత్సహించడానికి వీలుగా ప్రభుత్వం తన ఆర్థిక విధానాన్ని మార్పు చేయాలని విజ్ఞప్తి చేసింది.

కొత్త పన్నుల విధానంలో అధిక లాభాలపై విధించిన పన్నుల ప్రతిపాదన పెట్టుబడులు సమకూడడానికి విఘాతం కలిగిస్తుందని, దేశాభివృద్ధికి ప్రస్తుతం పెట్టుబడులు అవసరమై వున్నవని ఆ తీర్మానంలో వ్యక్తం చేశారు.

ఎగుమతులను అభివృద్ధి చేయడానికి తగిన విధానాన్ని రూపొందించాలని, విదేశాలలో మార్కెట్‌ల పరిశీలన నిమిత్తం వ్యాపార వర్గానికి అధికారులు తోడ్పడాలని కోరారు.

ఎగుమతులను అభివృద్ధి చేయడం మన దేశానికి సదా అవశ్యకమై వున్నదని, కాగా నేటి ఆర్థికయిక పరిస్థితిలో ఈ అవసరం ఎక్కువైనదని సమావేశంలో పేర్కొన్నారు.

అధిక లాభాలపై విధించిన పన్ను వాస్తవానికి స్టాక్ ఎక్స్ఛేంజీలు మూతబడడానికి దారి తీయగలదని పేర్కొన్నారు. విదేశాల సహకారం, పెట్టుబడులుకూడా ఈ పన్నుల వల్ల దెబ్బతినగలవని అన్నారు.

గణేశ్‌ఖండ్ పవర్‌హౌస్ వద్ద సోమవారం సాయంకాలం సంభవించిన పెద్దపేలుడు వల్ల పూనా నగరానికి విద్యుత్శక్తి సరఫరా బంద్ అయినట్టు వార్త. ఈ సంఘటనలో నలుగురు గాయపడినారు.

"దిల్‌తేరా దివానా"

హిందీ చిత్రం ప్రదర్శనకు అనుమతి నివ్వడంపై రాజ్యసభలో ప్రశ్నలవర్షం

న్యూఢిల్లీ, మార్చి 19— "దిల్ తేరా దివానా" అనే హిందీ చలనచిత్రం ప్రదర్శనకు అనుమతి నివ్వడంపై నేడు రాజ్యసభలో అనేకమంది సభ్యులు ప్రశ్నించారు.

అది "అసభ్యంగా" వున్నదని ఒక సభ్యుడు వర్ణించారు.

ఈ చలన చిత్రం ప్రదర్శనకు అనుమతించిన సెన్సార్ బోర్డులో సలహాదారుల పేర్లను తెలియజేయవలసిందిగా సభ్యులు కోరారు.

ఆ సభ్యులు అనధికారులని పేర్కొంటూ వారి పేర్లను వెల్లడించడానికి మంత్రి నిరాకరించారు. 30 పేర్ల జాబితానుంచి ఆ సలహా సంఘాన్ని ఎన్నుకోవడం జరిగిందని, వారు వివాదానికి గురికావడం తమకు ఇష్టం లేదని రేడియో సమాచారశాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

సెన్సార్ షిప్ విభాగపు క్రింద ఏర్పాటు చేయబడిన ఈ సంఘాలలోని సభ్యుల పేర్లను రహస్యంగా వుంచవలెనని ఉపమంత్రి శ్రీ కృష్ణమనాథ్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

భోపాల్ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ

నెలకు రు. 50 లక్షల విలువగల సామగ్రి ఉత్పత్తి అవుతున్నదట

న్యూఢిల్లీ, మార్చి 19— భోపాల్ భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ఉత్పత్తులు పెరిగినవని, గత రెండు మాసాలుగా, నెలకు 50 లక్షల రూపాయల విలువగల సామగ్రి తయారు చేయబడుతున్నదని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

నిన్న ఇక్కడ జరిగిన తన మంత్రిత్వ శాఖలోని పార్లమెంట్ సంప్రతింపుల సంఘం సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఉత్పత్తి పెంపుదలకు సంబంధించిన పథకాలను పెంచే పథకాన్ని త్వరలో ప్రవేశ పెట్టనున్నట్టు చెప్పారు.

"ఐక్యం అభేద్యమైన కోటవంటిది"

శ్రీ కనకదుర్గా గ్రౌండ్‌నట్ ఆయిల్ మర్చెంట్స్ అసోసియేషన్: సభలో వివరణ

విజయవాడ, మార్చి19— స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆర్య వైశ్య కళ్యాణమందిరంలో శ్రీ గోపిశెట్టి వెంకటసుబ్బారావు అధ్యక్షతను శ్రీ కనకదుర్గా గ్రౌండ్‌నట్ ఆయిల్ మర్చంట్సు అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం మొన్న జరిగింది.

శ్రీ వెంకటసుబ్బారావు తమ ప్రసంగంలో సంస్థలు, వ్యక్తుల స్వప్రయోజనానికి గాకుండా, సభ్యుల సమష్టి సౌకర్యానికి త్యాగం చెయ్యాలని, ఐకమత్యం అభేద్యమైన కోటవంటిదని అన్నారు.

శ్రీ కొల్లూరు హనుమంతరావు కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీ మద్ది రంగనాయకులు సంఘశ్రేయస్సు కోరుతూ వచ్చిన శుభాకాంక్షలు చదివారు. జాతీయ రక్షణనిధికి సంఘం తరఫున రు. 116 వంపడానికి తీర్మానించారు. 1963-64 సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్య నిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు గోపిశెట్టి వెంకటసుబ్బారావు (అధ్యక్షులు), దొగ్గవరపు రాధాకృష్ణమూర్తి (ఉపాధ్యక్షులు), కందుల నారాయణరావు (కార్యదర్శి) సత్యవరపు సూర్యప్రకాశరావు, (కోశాధికారి). సంకా వెంకటస్వామి, దోకుపర్తి వీరరాఘవయ్య, కొల్లూరు హనుమంతరావు, పాలెపు నాగేశ్వరరావు, గర్రె వెంకటసుబ్బయ్య, పరుచూరి సత్యనారాయణ, అప్పల అదినారాయణ, (సభ్యులు) శ్రీ సత్యవరపు సూర్యప్రకాశరావు, వందన సమర్పణ చేశారు. సభానంతరం విందు జరిగింది.

"ఆంధ్ర భాషా ప్రపంచానికి తీరని లోటు"

శ్రీ ఉటుకూరి రంగారావుకు ఖమ్మం సంతాపసభలో జోహార్లు

ఖమ్మం, మార్చి 19—శ్రీ జ్ఞాన విద్యుత్ప్రవాహ న్యాంధ్ర భాషా నిలయం విద్యార్థి సంఘం గ్రంథాలయంలో శ్రీ సర్వదేవభట్ల విశ్వనాథం అధ్యక్షతను 15 వ తేదీ సి ప్రఖ్యాత రచయిత శ్రీ ఉటుకూరి రంగారావుగారి అకాల మరణానికి ఒక సంతాప సభ జరిగింది.

శ్రీ రంగారావు వంటి ప్రముఖ రచయిత అకాల మరణంవల్ల ఆంధ్ర భాషావికాసానికి తీరనిలోటు సంభవించినదంటూ శ్రీ విశ్వనాథం వృక్షానికి జోహార్లర్పించారు.

శ్రీయుతులు పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, మాదిరాజు రంగారావు, జె. సూర్యనారాయణ తదితరులు శ్రీ రంగారావు మృతికి తమ సంతాపం ప్రకటించారు.

కీర్తిశేషుని కుటుంబానికి సానుభూతి వెల్లడిస్తూ సభలో తీర్మానించారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, పాలేరు సమితి అధ్యక్షుడు శ్రీ రావులపాటి సత్యనారాయణరావు గారలు సంతాప ప్రకటనలు చేశారు.

విజ్ఞాన నికేతన్ గ్రంథాలయంలో సంతాప సభ

ఖమ్మం విజ్ఞాన నికేతన్ గ్రంథాలయంలో 13 వ తేదీన జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతను సంతాప సభ జరిపారు.

శ్రీయుతులు దిగంబర శర్మ, హీరాలాల్ మోరియా సభలో ప్రసంగించారు. సభలో శ్రీ రంగారావు మృతిపట్ల వివరాలు వెల్లడిస్తూ సంతాప తీర్మానం చేశారు. ఆరోజున విజ్ఞాన నికేతన్ గ్రంథాలయాన్ని మూసివేశారు.

కోరం లేనందువల్ల అసెంబ్లీ వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19—అసెంబ్లీలో 'కోరం' లేనందువల్ల సభ ఒక గంట ముందుగానే వాయిదా పడింది.

సభ్యులకోసం రెండు సార్లు గంట మ్రోగించినప్పటికీ ఎవరూ రానందువల్ల శాసనసభను స్పీకర్ రేపు ఉదయం 9 గంటల వరకు వాయిదావేశారు.

నేడు శాసనసభలో పరిశ్రమల ఎద్దులపై జరిగిన చర్చలో తొమ్మిదిమంది సభ్యులు పాల్గొన్నారు.

సన్నకూడా కోరం లేనందువల్ల శాసనసభను ముందుగానే వాయిదా వేయడం జరిగింది సభ్యులకోసం నిన్న మూడుసార్లు గంటమ్రోగించారు.

సిల్చార్ పట్టణంలో ఘోర అగ్నిప్రమాదం

సిల్చార్, మార్చి 19— సిల్చార్ పట్టణంలో మఖుంబుడ్ ప్రాంతంలో మొన్న రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పదిలక్షల రూపాయల ఆస్తికి నష్టం సంభవించింది.

"చైనావల్ల ప్రమాదం సిద్ధాంతరీత్యా ఏర్పడినది"

ప్రభుత్వం అప్రమత్తతతో వుండాలని శ్రీ అశోక మెహతా సూచన

హైదరాబాద్, మార్చి 19—ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా నిన్న ఇక్కడ మాట్లాడుతూ కమ్యూనిస్టు చైనానుంచివచ్చిన ప్రమాదం జాతి విద్వేషానికి సంబంధించిన సవాలుగా మాత్రమే పరిగణించి ప్రభుత్వం తిరిగి ఉదాసీనత వహించకుండా ప్రజలు అప్రమత్తతో మెలగాలని ఉద్బోధించారు.

కమ్యూనిస్టు చైనావల్ల ఏర్పడిన ప్రమాదం సిద్ధాంత సామ్రాజ్య తత్వానికి సంబంధించినదని ఆయన అభివర్ణిస్తూ సిద్ధాంతరీత్యా కమ్యూనిస్టు చైనాను సమర్థించే వారిపట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

భారతీయ సాంస్కృతిక స్వేచ్ఛాసంఘం హైదరాబాద్ శాఖకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ప్రపంచంలో సరిహద్దు విస్తరణ విధానాన్ని అనలంబించిన ప్రప్రథమ దేశం కమ్యూనిస్టు చైనా అని. అది యుద్ధాన్ని రించిందని ఆయన చెప్పారు.

"ఉత్పత్తి విధానంలో మార్పు రావాలి"

శ్రీ అశోక మెహతా ప్రసంగం

హైదరాబాద్, మార్చి 19— మరమగ్గాల ప్యాక్టరీ స్థాపనకు తగిన స్థలాన్ని పరిశీలించడమేగాక ఆ పరిశ్రమకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించ వలసిందిగా తమను ప్రభుత్వం కోరిందని మరమగ్గాల సంఘం అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నిన్న ఇక్కడ చెప్పారు. అది సమగ్రమైన దర్యాప్తు అనికూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలివారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

జీవన ప్రమాణం పెరగాలని ఇండియాలో ప్రతి ఒక్కరూ వాంఛిస్తున్నారని ఆయన అన్నారు. ఉత్పత్తి విధానంలో మార్పు లేకుండా వినియోగ పద్ధతిలో మార్పు చేయడం సాధ్య పడదని ఆయన అన్నారు.

వ్యవసాయం, పరిశ్రమలలో ఉత్పత్తి పెరగాలని ఆయన అన్నారు.

మోహన్ సభలో ఇండియా ప్రతినిధివర్గం పాత్ర

శ్రీ హుమ్ బారువా, శ్రీ హీరేన్ ముఖర్జీల మధ్య తీవ్ర వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, మార్చి 19—ఇటీవల మోస్కోలో జరిగిన ఆఫ్రోషియన్ సమన్వయ మహాసభలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గం పాత్ర గురించి నిన్న లోకసభలో ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది.

ఈ సమస్యపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ భారత ప్రతినిధివర్గం తన లక్ష్యసాధనలో విఫలమయిందనే ఆరోపణలు ఖండించారు. ఇండియాకు చైనాతో ఏర్పడిన సరిహద్దు వివాదంలో, ఇండియా వాదాన్ని గురించి వివరించడంలో బృందం మహాసభలో మంచి కృషి చేసినట్టు దర్యాప్తు ద్వారా తెలిసిందని శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీ హీరేన్ బారువా (ప్రజా సోషలిస్టు) ఒక అనుబంధ ప్రశ్నవేస్తూ ఈ బృందం దేశానికి అప్రతిష్ట గొనివచ్చిందని అనగానే కమ్యూనిస్టువర్గం ఉపనాయకుడు శ్రీ హీరేన్ ముఖర్జీ తీవ్ర అభ్యంతరం చెప్పారు.

ఒక సభ్యుడు తన ప్రశ్న అడుగుతూ విమర్శలతో ఉపోద్ఘాతం ప్రారంభించవచ్చునా అని శ్రీ ముఖర్జీ "పాయింట్ ఆఫ్ ఆర్డర్" లేవనెత్తారు. ఈ సభ్యుడు చాలకాలంగా ప్రశ్నల సమయంలో తన అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారని శ్రీ హీరేన్ ముఖర్జీ అన్నారు.

తనకు అవరోధం కలిగించడానికి శ్రీ ముఖర్జీకి హక్కులేదని, అలా చేసి ఆయన సభాపతి హక్కులకు త్రోసిపుచ్చుతున్నారని శ్రీ హీమ్ బారువా కోపంగా అన్నారు.

దానిపై స్పీకర్ శ్రీ హుక

వేర్పాటు ధోరణులను నిరోధించే బిల్లు

స్వల్పమైన మార్పులతో పార్లమెంటు ఉభయ సభల సెలక్టు కమిటీచే ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 19—

వేర్పాటు ధోరణులను నిరోధించడానికి ఏలుగా రాజ్యాంగం పదహారవ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలకు చెందిన జాయింట్ సెలక్టు కమిటీ పెద్ద మార్పులేవీ చేయకుండా ఆమోదించింది.

జాయింట్ సెలెక్టు కమిటీ చైర్మన్ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు నేడు లోక సభకు సమర్పించిన తమ నివేదికలో సైవిధ్యాన్ని తెలియజేశారు.

ఈ సూత్రాన్ని చట్టం చేసే విషయమై వాక్యాలను తూర్చడంలో స్వల్పమైన మార్పు చేయబడినట్టు ఆ నివేదికలో తెలిపారు.

లోకసభ క్రిందటి సమావేశంలో ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించారు.

కమిటీలో వున్న నలుగురు సభ్యులు బిల్లులోని అంశాలపట్ల స్వల్పంగా భేదాభిప్రాయాలను కలిగివున్నట్టు ప్రకటించారు. ఈ నలుగురిలో యిద్దరు శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి (స్వతంత్రపార్టీ), శ్రీ సయ్యద్ నౌషేరాలి (కమ్యూనిస్టు)లు బిల్లు లక్ష్యాలను సమర్థిస్తూ ఆ మేరకు జరపడంలో భేదాభిప్రాయాలను వెల్లడించారు.

శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ (పి. ఎస్. పి.)లు మాట్లాడుతూ, ఈ బిల్లుతో తాము చాలవరకు ఏకీభవిస్తున్నామని, కాని శాసన సభలకు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు బిల్లులో తెలిపిన అంశాలకు అనుగుణంగా ప్రమాణం చేయడం అవసరం లేదని తాము భావిస్తున్నామని అన్నారు.

అభ్యర్థులతో ప్రమాణాలు చేయించే పద్ధతికంటె, వేర్పాటు కోరడంలేదా, విద్రోహతర్యలకు దారితీసే ప్రసంగాలను నిరోధించడానికి వీలుగా ప్రజాప్రతినిధుల పట్టులో సవరణలు చేయడం సముచితమని వారు తెలిపారు.

శ్రీ నౌషేరాలి (కమ్యూనిస్టు)మాట్లాడుతూ భారత ప్రజలలో ప్రతిఒక్కరిని సమైక్య సాధనకు సంసిద్ధులవ్వడానికి కృషి చేయాలని అయితే ఈ బిల్లులోని అంశాలు మాత్రం వైలక్ష్యాన్ని సాధించడానికి తోడ్పడ్డాలవని భావిస్తున్నానన్నారు. "శాసనం చేయడంద్వారా ప్రజలను దేశభక్తులుగా తయారుచేయలేము" అని ఆయన చెప్పారు.

సంఘటిత, సమైక్య లక్ష్యాలను సాధించడానికి, దేశంలో నెలకొని వున్న ఆర్థిక అసమానతలను రూపుమాపి మూఢ నమ్మకాలకు తావులేని శాస్త్రీయ విద్యను వ్యాప్తం చేయడ మొక్కటే మార్గమని శ్రీ నౌషేర్ అలి అన్నారు.

వెనుకబడిన తరగతులకు సంబంధించి నంతవరకు, వారు పురోభివృద్ధి చెందిన ఇతర వర్గాల స్థాయికి చేరుకొనగలగడానికి కొంత కాల వ్యవధిని నిర్ణయించాలన్నారు ఇతరులు గనుక సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వప్రయోజనాలను విడనాడిన పక్షంలో అశేష ప్రజానీకంకూడా త్వరితంగా సన్మార్గంలోకి రాగలదని వివరించారు.

శ్రీ నరసింహారెడ్డి (స్వతంత్ర పార్టీ) మాట్లాడుతూ, దేశంలో వేర్పాటు ధోరణులను నిరోధించడానికే ఈ బిల్లు ఉద్దేశించబడినప్పటికి, మన రాజ్యాంగం గ్యారంటీ చేసిన వాక్ స్వాతంత్ర్యం హక్కుకు భంగం కలిగించేదిగా వున్నదని అన్నారు.

మశూచివల్ల మరణాల పెరుగుదల

రాజ్యసభలో ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19— మశూచి వ్యాధి వల్ల 1961 వ సంవత్సరంలో ఇండియాలో 12,312 మంది మరణించగా, 1962 వ సంవత్సరంలో 13,370 మంది మరణించారు.

ఈ ఏడాది మొదటి రెండుమాసాలలోను, దేశంలో వివిధ ప్రాంతాలలో మశూచి వ్యాధి వల్ల 3766 మంది మరణించారు.

ఆరోగ్య శాఖామంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పై సమాచారం వివరించారు. 1962 సంవత్సరంలో ప్రారంభించబడిన, జాతీయ మశూచి నివారణ కార్యక్రమం క్రింద అయిదుకోట్ల, మూడు లక్షల మందికి టీకాలు వేసినట్టు ఆమె చెప్పారు. ఈ పథకం విస్తృతం చేయడానికి కృషి జరుగుతున్నదని ఆమె వివరించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కొంత రక్షణ కల్పించ బడగలదని శ్రీమతి నయ్యర్ అన్నారు.

మైసూరు, మార్చి 19—రక్షణనిధి సహాయార్థం మైసూరు ప్రభుత్వం లాటరీ ఏర్పాటు చేయనున్నదని డిప్యూటీ మంత్రి శ్రీ దయానంద సాగర్ తెలియజేశారు. మైసూరు, బెంగుళూరు వంటి నగరాలలో ఇండ్ల స్థలాలను కూడా కొన్ని బహుమతులుగా ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.

చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం

ఇండియాపట్ల అమిత్రచర్య అని కలకత్తా ముస్లింల విమర్శ

కలకత్తా, మార్చి 19— కాశ్మీర్ సమస్యపై ఇండో - పాక్ ప్రతినిధులమధ్య కరాచీలో జరుగనున్న సమావేశంలో పాక్ ప్రతినిధివర్గం గౌరవప్రదమైన, న్యాయసమ్మతమైన పరిష్కారాన్ని సాధించడానికి సహృదయంతో వ్యవహరించాలని స్థానిక ముస్లింలు మొన్న ఇక్కడ సమావేశమై విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశాన్ని భారతీయ కాశ్మీర్ యువజన సంఘటనవారు ఏర్పాటు చేశారు.

కలకత్తాలో ఇండో - పాక్ ప్రతినిధుల మధ్య సమావేశం జరగడానికి ముందు, పాకిస్తాన్ చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకాలు చేయడం కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి జరిగే కర్యలకు విఘాతం కలిగించినట్టయినదని, ఇది ఇండియావల్ల అమిత్రకర్య కాగలదని సభలో తీర్మానించారు.

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రమంతా ఇండియాలో అంతర్భాగమని మరొక తీర్మానంలో ఉద్ఘాటించారు.

141 మంది విదేశీయులు

భారత సైనిక దళాలలో చేరడానికై దరఖాస్తు చేసినట్టు ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19—చైనా దురాక్రమణదారులతో పోరాటానికై భారత సైనిక దళాలలో చేరడానికి తమ సంసిద్ధత ప్రకటిస్తూ ఇంతవరకు 141 మంది విదేశీయులు దరఖాస్తు చేసినట్టు ప్రధాని నెహ్రూ నిన్న రాజ్యసభలో శ్రీ పి. ఎం. బోర్డియా అడిగిన ప్రశ్నకు ప్రశ్నమూలంగా సమాధానమిచ్చారు.

సింహళంలో భారతీయులు

సింహళ ప్రభుత్వం శాసనద్వారా తమ దేశంలోని సింహళీయులు, ఇతర దేశీయులకు ఉద్యోగాల కేటాయింపు విషయంలో పరిమితులను నిర్ణయించినట్టయితే, అక్కడ రబ్బరు, టీ తోటలలో పనిచేస్తున్న పెక్కుమంది భారతీయులు దెబ్బతింటారని ప్రధాని నెహ్రూ నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు ప్రశ్నమూలకంగా సమాధానమిచ్చారు.

ఈ విషయమై సింహళ ప్రభుత్వం త్వరలో ఒక బిల్లు ప్రవేశపెట్టనున్నదని వార్తలు వచ్చి నప్పటికి ఇంతవరకు అటువంటి బిల్లును ప్రవేశపెట్టడం జరుగలేదని ఆయన చెప్పారు.

ఆదాయం పన్ను

1960-61 సంవత్సరంలో ఒకే వృత్తిచే చెల్లింపబడిన ఆదాయం పన్ను 23 లక్షల రూపాయలని, సంస్థ చెల్లించిన అత్యధిక ఆదాయం పన్ను 278.9 లక్షల రూపాయలని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న రాజ్యసభలో డాక్టర్ సీతారామానంద్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

ఆఫ్రికాతో వాణిజ్యం

ఆఫ్రికాతో వాణిజ్యాన్ని విస్తరింప చేసే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య ఒప్పందాల ద్వారా, ఈ విషయమై తగు చర్యలు తీసుకొనబడుతున్నవని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా నిన్న రాజ్యసభలో శ్రీ ఎన్. జైపురి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

నార్వేలోని ఒక నాజీ ముఠాకోసం పోలీసులు అన్వేషిస్తున్నట్టు ఆస్లో వార్త.

పుదుచ్చేరి, కరైకాల్‌లోని ఫ్రెంచి సంస్థలను ఇండియాకు అప్పగించే ఒప్పందంపై ఇటీవల న్యూఢిల్లీలో సంతకాలు జరిగినప్పటి చిత్రం

కలకత్తా కంపెనీ విషయంలో మంత్రులపై అరోపణలు—రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19—

కలకత్తాకు చెందిన ఒక సంస్థ నుంచి లంచం తీసుకొన్నారని కొందరు కేంద్ర మంత్రులు, పశ్చిమ బెంగాల్ మంత్రులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతున్నదని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ దయాభాయ్ పటేల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయమై విచారణ జరుగుతున్నట్టు ప్రధాని నెహ్రూ ఇటీవరకే తెలియజేశారని చెప్పారు.

ఇంతకుమించి తానేమి తెలియజేయజాలనని, విచారణ పూర్తి అయ్యేవరకు సమాధానం చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

విదేశ మారక ద్రవ్యం నిబంధనలు ఉల్లంఘించిన దృష్ట్యా ముడిమాంగనీసు వర్తకం చేసే కలకత్తాలోని సురాజుద్దీన్ కంపెనీ ఆకౌంట్స్, వ్యవహారాలపై దర్యాప్తు చేయడం జరిగిందా? అని శ్రీ దయాభాయ్ పటేల్ ప్రశ్నించారు.

కలకత్తాలోని కస్టమ్స్ అధికారులు 1959 సంవత్సరం డిసెంబర్‌లో ఈ కంపెనీ ఆవరణలో దాచిన కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకొన్నారని శ్రీ భగత్ చెప్పారు.

ఈ పత్రాలు కలకత్తాలోని చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఆధీనంలో వున్నవని ఆయన తెలిపారు.

ఈ సంస్థ విదేశీ మారక ద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించిందా? అన్న విషయంపై దర్యాప్తు జరపాలని విదేశీ మారక ద్రవ్యం నిబంధనలు అమలు జరిపే శాఖ డైరక్టరేట్ కోరిందని. కాని ఈ పత్రాలను ఆ డైరక్టరేట్‌కు ఇవ్వడానికి కోర్టు అనుమతించలేదని ఆయన వివరించారు.

ఈ కారణంగా ఈ కేసుపై దర్యాప్తు విషయంలో అంతగా అభివృద్ధి సాధించబడలేదని ఆయన చెప్పారు.

ఈ కంపెనీకి చెందిన మొత్తాలు చాలవరకు కేంద్ర రాష్ట్రమంత్రులలో సహా చాలమంది ప్రముఖుల చేతికి చేరినట్టు ఈ సంస్థ ఆకౌంట్ల పుస్తకాలు సూచించిన విషయం నిజమేనా అని శ్రీ పాటిల్ ప్రశ్నించారు.

దీనిపై బహిరంగంగా ఆరోపణలు చేయబడినవని, విచారణ పూర్తి అయ్యేవరకు దీనికి సమాధానం చెప్పడం కష్టమని శ్రీ భగత్ అన్నారు.

ఈ విషయాన్ని మరుగు పుచ్చడానికై యూరప్ వెళ్ళి పోవడానికి సిరాజుద్దీన్ ప్రయత్నిస్తున్నట్టు ప్రభుత్వానికి తెలుసా అని, ఈ పర్యటనకు అనుమతించడం జరిగిందా అని శ్రీ వాజ్‌పాయ్, ప్రశ్నించారు.

ఈ విషయం మరుగు పరచడానికై విదేశాలకు వెళ్ళడానికి ఆయనకు అనుమతి ఇవ్వడం జరగదని, తగిన కారణం వుంటే తప్పకుండా అనుమతి ఇస్తామని ఆయన వివరించారు.

బీహార్ ముఖ్యమంత్రి హత్యకు కుట్ర?

పదంతులు వ్యాపించినట్టు కాంగ్రెసు శాసనసభ్యుని వెల్లడి

పాట్నా, మార్చి19— బీహార్ మధ్యమంత్రిని హత్యచేయడానికి చేపలకూరలో పొటాసియం సైనైడ్ కలిపి ఇవ్వడానికి ప్రయత్నం జరిగినట్టు నగరంలో పదంతులు వ్యాపించినవని కాంగ్రెసు సభ్యుడు శ్రీ రామలక్ష్మణ పాండే నిన్న రాష్ట్ర శాసనమండలిలో వెల్లడించారు.

ఈ పదంతులు ఎంత వరకు వాస్తవమో తనకు తెలియదని, కాని నిజానిజాలను గురించి ప్రభుత్వాన్ని కోరుతున్నానని ఆయనన్నారు. ఇంతకు మినహా ఆయన ఈ విషయంలో మరెట్టి సమాచారాన్ని తెలియజేయలేదు.

సభకో రాష్ట్ర బడ్జెట్టుపై చర్చజరుగుతున్న సందర్భంలో శ్రీ పాండే రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిని ప్రస్తావించి, ముఖ్యమంత్రిపై చేసిన హత్యాప్రయత్నం నుంచి ఆయన (ముఖ్యమంత్రి) తప్పించుకొనగలిగారని, సి. ఐ. డి. లు ఈ కుట్రను వెంటనే కనుగొనడం కాదేమని తెలియజేశారు.

ఈ కుట్రకు సంబంధించిన లేఖనుకూడా పోలీసులు స్వాధీన పరచుకొన్నట్టు నగరంలో పదంతి వ్యాపించిందని ఆయన తెలిపారు.

ఒక సభ్యుడు: "మీరు చెప్పేది కుట్ర అనేది జరిగిందనా? లేక కుట్ర అనేది ఒకటి వున్నదనా?"

శ్రీ పాండే: "కుట్ర జరిగింది ఆ కుట్ర ఇంకా వున్నది. అందుచేతనే పదంతులు వ్యాపించాయి."

ట్రాక్టర్ల కొనుగోలుకు రైతులకు అదనపు సౌకర్యాలు

ప్రభుత్వం కల్పించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 19—

రైతులు ట్రాక్టర్లు కొనుగోలు చేసేటప్పుడు ముందుగా ఎక్సైజ్ సుంకం డిపోజిట్టు చేయాలన్న నిబంధనను ప్రభుత్వం రద్దు చేసినట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు 50 హార్స్‌పవర్ వరకు శక్తిగల ట్రాక్టర్లు కొనుగోలు చేయగోరే రైతులు తాము వాటిని వ్యవసాయానికి తప్ప యితర పనులకు వినియోగించమని గ్యారంటీ ఇస్తూ ట్రాక్టర్ల డిస్ట్రిబ్యూటర్ల వద్ద ఎక్సైజ్ సుంకం డిపోజిట్ చేయవలసి వుండేది.

రెండు సంవత్సరాల తరువాత ఈ ట్రాక్టర్లు వ్యవసాయావసరాలకే వినియోగింపబడుతున్నట్టు వ్యవసాయ శాఖ అధికారుల నుంచి సర్టిఫికెట్ పొందిన అనంతరం ఈ మొత్తం తిరిగి చెల్లింపబడేది.

ఈ కొత్త పథకాన్ని అనుసరించి 50 హార్స్‌పవర్ వరకు శక్తిగల ట్రాక్టర్లను రైతులు డిపాజిట్ చెల్లించ నవసరం లేకుండా కొనుగోలు చేసి కొనవచ్చును.

అయితే ఈ ట్రాక్టర్లు వ్యవసాయావసరాలకు మాత్రమే వినియోగింపబడగలవని హామీ ఇస్తూ వ్యవసాయాధికారినుంచి సర్టిఫికెట్ పొందాలి.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం

పెకింగ్‌కు లాభదాయకమని మలయన్ దినపత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 19—చైనా - పాక్ సరిహద్దు ఒప్పందం వల్ల "చైనాకు మాత్రమే లాభం చేకూడుతుందని" కౌలాలంపూర్ నుంచి వెలువడే మలయన్ డెయిలీ బెర్టాహారియన్ వ్యాఖ్యానించింది.

ఇండియాపై దురాక్రమణ జరిపినందుకు చైనాను ప్రపంచమంతా ఖండిస్తుండగా పాకిస్తాన్ విషయంలో మనకు ప్రేమ వున్నట్టు ప్రపంచాన్ని మభ్యపరచడానికి ఆ దేశంతో చైనా ఒప్పందం కుదుర్చుకొన్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుతం వున్న విభేదాలను విస్తృత పరచవలెనన్న లక్ష్యంతోనే పాకిస్తాన్ చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకొన్న దవడంలో సందేహం లేదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. దీనితో చైనా ప్రచార లక్ష్యం కూడా నెరవేరుతుందని అది పేర్కొన్నది.

కయిరో, మార్చి 19 — మాస్కోలోని ఇరాక్ రాయబారి కార్యాలయంవద్ద ఇటీవల ప్రదర్శనలు జరిగినందుకు సోవియెట్ యూనియన్‌కు ఇరాక్ ప్రభుత్వం నిరసన ప్రకటించినట్టు బాగ్దాద్ రేడియో నిన్న వెల్లడించింది

ఇరాక్‌లోని సోవియెట్ రాయబారికి మొన్న ఇరాక్ ప్రభుత్వం నిరసన లేఖను అందజేసింది.

న్యూఢిల్లీ, మార్చి 19 — రాజ్యసభలో నిన్న కార్మిక ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ పారిశ్రామిక నియామకాల చట్టం సవరణ బిల్లును ప్రతిపాదించారు.

ఈ బిల్లు ప్రకారం పారిశ్రామిక నియామకాల చట్టం వర్తించే సంస్థలన్నింటికి నమూనా స్టాండింగ్ ఉత్తర్వులను రూపొందించడం ఈ బిల్లు లక్ష్యం.

కలకత్తా కంపెనీ విషయంలో మంత్రులపై అరోపణలు—రాజ్యసభలో ప్రకటన

కలకత్తాకు చెందిన ఒక సంస్థ నుంచి లంచం తీసుకొన్నారని కొందరు కేంద్ర మంత్రులు, పశ్చిమ బెంగాల్ మంత్రులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతున్నదని కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ దయాభాయ్ పటేల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయమై విచారణ జరుగుతున్నట్టు ప్రధాని నెహ్రూ ఇటీవరకే తెలియజేశారని చెప్పారు.

ఇంతకుమించి తానేమి తెలియజేయజాలనని, విచారణ పూర్తి అయ్యేవరకు సమాధానం చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

విదేశ మారక ద్రవ్యం నిబంధనలు ఉల్లంఘించిన దృష్ట్యా ముడిమాంగనీసు వర్తకం చేసే కలకత్తాలోని సురాజుద్దీన్ కంపెనీ ఆకౌంట్స్, వ్యవహారాలపై దర్యాప్తు చేయడం జరిగిందా? అని శ్రీ దయాభాయ్ పటేల్ ప్రశ్నించారు.

కలకత్తాలోని కస్టమ్స్ అధికారులు 1959 సంవత్సరం డిసెంబర్‌లో ఈ కంపెనీ ఆవరణలో దాచిన కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకొన్నారని శ్రీ భగత్ చెప్పారు.

ఈ పత్రాలు కలకత్తాలోని చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఆధీనంలో వున్నవని ఆయన తెలిపారు.

ఈ సంస్థ విదేశీ మారక ద్రవ్యం నిబంధనలను ఉల్లంఘించిందా? అన్న విషయంపై దర్యాప్తు జరపాలని విదేశీ మారక ద్రవ్యం నిబంధనలు అమలు జరిపే శాఖ డైరక్టరేట్ కోరిందని. కాని ఈ పత్రాలను ఆ డైరక్టరేట్‌కు ఇవ్వడానికి కోర్టు అనుమతించలేదని ఆయన వివరించారు.

ఈ కారణంగా ఈ కేసుపై దర్యాప్తు విషయంలో అంతగా అభివృద్ధి సాధించబడలేదని ఆయన చెప్పారు.

ఈ కంపెనీకి చెందిన మొత్తాలు చాలవరకు కేంద్ర రాష్ట్రమంత్రులలో సహా చాలమంది ప్రముఖుల చేతికి చేరినట్టు ఈ సంస్థ ఆకౌంట్ల పుస్తకాలు సూచించిన విషయం నిజమేనా అని శ్రీ పాటిల్ ప్రశ్నించారు.

దీనిపై బహిరంగంగా ఆరోపణలు చేయబడినవని, విచారణ పూర్తి అయ్యేవరకు దీనికి సమాధానం చెప్పడం కష్టమని శ్రీ భగత్ అన్నారు.

ఈ విషయాన్ని మరుగు పుచ్చడానికై యూరప్ వెళ్ళి పోవడానికి సిరాజుద్దీన్ ప్రయత్నిస్తున్నట్టు ప్రభుత్వానికి తెలుసా అని, ఈ పర్యటనకు అనుమతించడం జరిగిందా అని శ్రీ వాజ్‌పాయ్, ప్రశ్నించారు.

ఈ విషయం మరుగు పరచడానికై విదేశాలకు వెళ్ళడానికి ఆయనకు అనుమతి ఇవ్వడం జరగదని, తగిన కారణం వుంటే తప్పకుండా అనుమతి ఇస్తామని ఆయన వివరించారు.

"చిరస్మరణీయుడు శ్రీ పతంజలిశాస్త్రి"

శ్రీ బి. పి. సిన్హా జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 19— సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పతంజలి శాస్త్రి మృతికి నిన్న సుప్రీంకోర్టులో శ్రద్ధాంజలి ఘటించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి పి. సిన్హా ఈ సందర్భంలో మాట్లాడుతూ, గొప్ప న్యాయమూర్తిగా, సౌమ్య వ్యక్తిగా, సంస్కృతంలోగొప్ప పండితుడిగా శ్రీ పతంజలి శాస్త్రి చిరస్మరణీయుడన్నారు

రాజ్యాంగ విషయాలు, ఇతర వ్యాయ సంబంధమైన సమస్యలపై ఆయన తీర్పులు ఎల్లప్పుడు జ్ఞాపకం వుంచుకొనవలసినదని ఆయన చెప్పారు.

అందరి ఆదరాభిమానాలకు పాత్రుడైన శ్రీ శాస్త్రి మరణం న్యాయమూర్తులకు, న్యాయవాదులకు వ్యక్తిగతంగా లోటు అని ఆయన అన్నారు.

కాంగ్రెసు సంస్థలో దొంగ సభ్యత్వం

అరికట్టే చర్యలను సూచించడానికి దేబర్ ప్రభృతులతో ప్రత్యేక సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 19—

కాంగ్రెసులో దొంగ సభ్యత్వాన్ని అరికట్టడానికి తీసుకొనదగు చర్యలను సూచించే నిమిత్తం అఖిలభారత కాంగ్రెసు కమిటీ ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక సంఘాన్ని నియమించినట్టు తెలియవచ్చింది.

ఈ సంఘంలో శ్రీయుతులు యు. ఎన్. దేబర్, సాదిక్ అలీ, పి. సుబ్రహ్మణ్యం నియమితులైనారు.

ఈ సంఘం వ్యక్తిగతమైన కేసులను విచారించదని. ఈ సమస్యలో సాధారణ దర్యాప్తు జరుపుతుందని తెలుస్తున్నది.

ఆరబ్ ఫెడరేషన్ స్థాపనపై చర్చలు

ఒప్పందానికి ప్రాతిపదిక కుదిరినట్టు ఇరాక్ విదేశాంగమంత్రి ప్రకటన

బాగ్దాద్, మార్చి 19—

ఆరబ్ సమాఖ్య స్థాపన సందర్భంలో గత వారంలో కయిరోలో జరిగిన సంభాషణలలో "ఒప్పందం ప్రాతిపదికపై" అంగీకారం కుదిరిందని ఇరాక్ విదేశాంగ మంత్రి తాలిబ్ హుస్సేన్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆరబ్ రిపబ్లిక్, సిరియా, ఇరాక్‌లలో ఆరబ్ సమాఖ్య స్థాపించే విషయమై కయిరోలో సంభాషణలు గత శనివారంనాడు ముగిసినవి

ఈ సంప్రతింపులను గురించి తమ ప్రభుత్వాలతో చర్చించవలసిన అవసరం కలదని ఈ సందర్భంలో వెలువడిన ప్రకటన తెలియజేసింది.

ఇరాక్ విదేశాంగ మంత్రి గత రాత్రి బాగ్దాద్ తిరిగి వచ్చారు. తమ ప్రతినిధివర్గం పది రోజులలో తిరిగి కయిరోలో వెళ్ళవచ్చునని ఇరాక్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆరబ్ సమాఖ్యపట్ల అమెరికా వైఖరి

ఎట్టి విర్చంధం లేకుండా ఇరాక్, సిరియా, ఆరబ్ రిపబ్లిక్‌ల సమాఖ్య రూపొందితే దానిపట్ల తమకు ఎట్టి అభ్యంతరం లేదని అమెరికా విదేశాంగ శాఖ నిన్న వాషింగ్టన్‌లో ఒక ప్రకటన చేసింది.

ఆరబ్ సమాఖ్య ఏర్పాటునుగురించి వ్యాఖ్యానించ వలసినదిగా కోరగా అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఇలా అన్నారు:

"ఎట్టి వత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఆరబ్ దేశాలు సమైక్యంగావుండాలని కోరినపక్షంలో దానికి అమెరికా ఎట్టి అభ్యంతరం చెప్పబోదని మేము లోగడే స్పష్టం చేశాము."

నాటోకు సమష్టి అణ్వస్త్రదళం

బ్రిటన్, పశ్చిమ జర్మనీల సమర్థన

లండన్, మార్చి 19— నాటో సమష్టి అణ్వస్త్ర దళం ప్రతిపాదనలను బలపరుస్తూ బ్రిటన్, పశ్చిమ జర్మనీలు నిన్న రాత్రి ఒక ప్రకటన చేశాయి.

జర్మన్ రక్షణ మంత్రి హెర్ కాయిలె వాన్‌హన్సెల్, బ్రిటిష్ రక్షణమంత్రి థోర్నీక్రాఫ్ట్‌లు సంప్రతింపులు జరిపిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విధంగా పేర్కొన్నారు.

కామన్వెల్త్ దేశాల వాణిజ్య మంత్రుల సమావేశం

ఢిల్లీలో జరపడానికి భారత ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 19— ఈ వేసంగిలో కామన్వెల్త్ దేశాల వాణిజ్య మంత్రుల మహాసభను ఇక్కడ జరపడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న రాజ్యసభలో శ్రీ ఎన్. సి. దేవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ మహాసభలో జరిపే చర్చలలో బ్రస్సెల్స్ సంప్రతింపుల వైఫల్యం కూడా ప్రస్తావనకు రాగలదని తెలుస్తున్నది.

సోవియెట్ యూనియన్‌లో ఎన్నికలు

నూటికి 90 మంది పాల్గొన్నట్టు టాస్ వార్త

మాస్కో, మార్చి 19— ఆరు సోవియెట్ రిపబ్లిక్స్‌లో నిన్న ఉదయం ఓటింగ్ ప్రారంభమైనది. సుప్రీం సోవియెట్‌కు స్థానిక సోవియెట్‌లకు ప్రతినిధులను ఎన్నుకుంటారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

అర్మేనియా, అజెర్బైజాన్, జార్జియా, కిర్గిజియా, లిథువేనియా, లిస్టోనియాలలో నిన్నమధ్యాహ్నానికి నూటికి 90 మందికి పైగా ఓటు చేశారని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

సోవియెట్ యూనియన్‌లోని మిగిలిన తొమ్మిది రిపబ్లిక్‌లలో గత మూడవ తేదీన ఎన్నికలు జరిగినవి.

యుగోస్లావియా రివిజనిస్టు విధానాలు

విఫలంకాక తప్పవని చైనా నాయకుని విశ్వాసం

పెకింగ్, మార్చి18—ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో, "రివిజనిస్టు" యుగోస్లావియా అమెరికా సామ్రాజ్యవాదులకు తోడ్పడుతున్నదని చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రముఖు లొకరు ఆరోపించారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ లీచెన్ చీ ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ ఆరోపణ చేశారు.

రివిజనిస్టుల మాటలు, వాదనలు విఫలమవక తప్పవని కూడా ఆయన అన్నారు.

నైజీరియా రిపబ్లిక్

అక్టోబర్ ఒకటవ తేదీన ప్రకటించగలరని వార్త

లాగోస్, మార్చి 19— నైజీరియాను వచ్చే అక్టోబరు ఒకటవ తేదీన రిపబ్లికుగా ప్రకటించగలరని పశ్చిమాఫ్రికాకు చెందిన "పైలెన్" అనే పత్రిక నిన్న ఇక్కడ ప్రకటించింది.

నైజీరియాకు స్వాతంత్ర్యం సిద్ధించి ఇప్పటికి మూడు సంవత్సరాలైనది. ఈ విషయమై అధికారవర్గాలనుంచి ఎట్టి వ్యాఖ్యానం ఇంతవరకు రాలేదు. ఈ వార్త అధికార పూర్వకంగా తెలియలేదని "పైలెన్" పత్రిక వివరించింది.

ఆహారధాన్యాల ధరలు

1962 లో మొత్తంమీద నిలకడగానే వున్నట్టు ఆహారశాఖ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19—

దేశంలో 1962 వ సంవత్సరంలో మొత్తంమీద ఆహారధాన్యాల ధరలు చాలావరకు నిలకడగానే వున్నట్టు కేంద్ర ఆహార శాఖ విడుదల చేసిన వార్షిక నివేదిక తెలుపుతున్నది.

1962 వ సంవత్సరం నవంబరు నెల నుంచి గోధుమ ధరలు పడిపోసాగినట్టు ఈ నివేదిక వెల్లడించింది.

1962 నవంబరు, 1963 జనవరి నెలల మధ్య అఖిలభారత స్థాయిలో గోధుమ ధరలు గత సంవత్సరంకంటె చాలా తగ్గినవని యిది పేర్కొన్నది.

1963 జనవరిలో ఈ ధరలు మరింత పడిపోయినవని కూడా యిది తెలిపింది

పోతే అఖిలభారత స్థాయిలో బియ్యం ధరలు 1961 వ సంవత్సరంలో కంటె 1962 లో కొంత హెచ్చుగానే వున్నవట.

బార్లీ, రాగివంటి పంటలఉత్పత్తి దేశంలో ఎక్కువగా వున్నందున 1961 వ సంవత్సరం నాటికంటె వీటి ధరలు తగ్గినట్టు ఈ నివేదిక వెల్లడించింది.

కాంగ్రెస్ పార్టీ స్థాయీ సంఘం సంతృప్తి

అత్యవసర పరిస్థితిలో ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను అరికట్టడానికి, ముఖ్యమైన వ్యవసాయ సరకులకు సరియైన ధరలు లభించేటట్టు చూడడానికి ప్రభుత్వం తీసుకొన్న కర్యలపట్ల ఆహార,వ్యవసాయ శాఖకు చెందిన కాంగ్రెస్ పార్టీ స్థాయీసంఘం తన సంతృప్తిని వెల్లడించింది.

ఈ సందర్భంలో ఈ స్థాయీసంఘం ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ ఇందుకు ఆహార వ్యవసాయ మంత్రిని, ఆయన సహచరులను అభినందించింది.

బందరు రోటరీ క్లబ్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 19 — స్థానిక రోటరీ క్లబ్ సమావేశం ఇటీవల శ్రీ డి. విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ డి. ఎస్. రామారావు యువజన హాస్టల్స్ ఉద్యమం అనే అంశంపై ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్‌

"ప్రపంచంలో నేడు చైనా ఏకాకిఅయింది"

ఇండియాపై దాని దాడి రాజకీయంగా విఫలమైనట్టు శ్రీ నెహ్రూ వివరణ

న్యూయార్కు, మార్చి 18—

తాత్కాలికంగా చైనాకు కొన్ని సైనిక విజయాలు సిద్ధించినా, ఇండియాపై దాని దురాక్రమణ రాజకీయంగా విఫలమైనదని, ప్రపంచంలో నేడు అది ఏకాకి అయినదని ప్రధాని నెహ్రూ వివరించారు.

విదేశ వ్యవహారాలపై మూడు మాసాల కొకసారి వెలువడే పత్రికలో ఆయన నేడొక వ్యాసం వ్రాస్తూ చైనా ఉద్దేశపూర్వకంగా పెద్దఎత్తున జరిపిన దాడివల్ల ఇండియా యిప్పుడు పటిష్ఠ మవుతున్నదన్నారు.

ప్రధానమైన జాతీయ, అంతర్జాతీయ విషయాలలో ఇండియా విధానాలు మారబోవని కూడా శ్రీ నెహ్రూ సూచించారు.

"ఇండియాలో వస్తున్న మార్పు" అన్న అంశంపై శ్రీ నెహ్రూ సుదీర్ఘ వ్యాసం వ్రాస్తూ చైనా పాకిస్తాన్ యిస్తున్న బోర్నియోపట్ల ఆశాభంగాన్ని వ్యక్తంచేశారు

చైనాతో స్నేహ, సహకార పూర్వకమైన సంబంధాలు కలిగి వుండాలని ఇండియా అభిలషిస్తున్నా, చైనా దురుద్దేశంతో వ్యవహరిస్తున్నదని ప్రధాని నెహ్రూ వివరించారు.

ఇండియా, చైనా వివాదం ముందు ముందు ఎలా పరిణమించగలదో వూహించడం కష్టమని శ్రీ నెహ్రూ పేర్కొంటూ ముందుగా చర్యలు తీసుకొనవలసిన భారం దురాక్రమణదారునిపైనే వున్నదని, ఇంతేగాక చైనీయుడు మోసపు విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు.

మామూలు సంబంధాలు నెలకొనడానికి ముందు దురాక్రమణకు స్వస్తి జరగాలని ఇండియా కోరుతున్నదన్నారు.

శ్రీ మల్లికార్జునగుప్త నిరాహారదీక్ష

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 18— ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి నిరాహారదీక్ష బూనిన శ్రీ మల్లికార్జునగుప్తానను ఈ నెల ఏడవతేదీన అరెస్టుచేశారని, ఆ [illegible] పరిస్థితి ప్రమాదకరంగా వుండడంవల్ల అరెస్టుచేసి బలవంతంగా ఆహారం యిస్తున్నారని నేడు అసెంబ్లీలో మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు చెప్పారు.

నురోక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రజాస్వామ్యంలో ఏ సమస్యకైనా నిరశన వ్రతం బూనడం సబబుకాదని అన్నారు.

జీవితపై అనేకమంది సభ్యులు స్వాతంత్ర్య పోరాట సమయంనుంచి నిరాహారదీక్ష ఉత్తమ సాధనంగా పరిగణించ బడినదని, దానిపై ఇలాంటి చర్యలు గైకొనడం సముచితం కాదని అన్నారు.

నిరాహార దీక్షను నిషేధించడం ప్రభుత్వ విధానంకాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల సాధకబాధకాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అనేక మార్గాలు వున్నవని, కాగా నిరాహారదీక్ష ఒక్కటే మార్గంకాదని మంత్రి చెప్పారు.

స్వాతంత్ర్య పోరాట కాలంలోని పరిస్థితికి, నేటికి ఎంతో వ్యత్యాసం వున్నదని, అప్పుడు ప్రజాస్వామిక వ్యవస్థగాని, రాజ్యాంగం గాని, ప్రజాప్రతినిధులుగాని లేరని మంత్రి అన్నారు.

శ్రీ మల్లికార్జునగుప్త తమ నిరాహార దీక్షను విరమించవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు.

శ్రీ గుప్తా పై దౌర్జన్యం చేయడం ప్రభుత్వం ఉద్దేశంకాదని ఆయన అన్నారు. ప్రమాదకరమైన పరిస్థితిలోవున్న శ్రీ గుప్తానను రక్షించడానికే ప్రభుత్వం యత్నించినదని ఆయన చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ. బలవంతంగా ఆహారాన్ని తినికొనడానికి శ్రీ గుప్తా అంతగా ప్రతిఘటించడంలేదని, బలవంతంగా ఆహారం యిచ్చిన మీదట ఆయన కొద్దిగా కోలుకొన్నారని చెప్పారు.

శ్రీ గుప్తానను స్వర్గీయ పొట్టి శ్రీరాములతో పోల్చడానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యత్నించగా మరొక సభ్యుడు లేవి ఇది సమంజసం కాదని చెప్పారు.

మంత్రి శ్రీ అప్పారావు కూడా స్వర్గీయ శ్రీరాములు నిరాహారదీక్షను అందరూ హర్షించారని, గుప్తా నిరాహారదీక్షకు, శ్రీరాములు నిరాహారదీక్షకు ఎంతో వ్యత్యాసం వున్నదని అన్నారు.

గీత పనివారలకు జీవనోపాధిని కల్పించే నిమిత్తం నీరా షాపులను నిర్వహించాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారని, అందువల్ల నీరా సంఘాల విషయంలో ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసికొనరాకూడదని ఆయన చెప్పారు.

నీరా సంఘాలలో అవినీతి మొదలైనవి వున్నట్టయితే వాటిని తొలగించి వేయాలని ప్రభుత్వంకూడా ఉద్దేశపడుతున్నదని, నీరా సంఘాలను సమర్థంగా నిర్వహించాలన్న శ్రీ గుప్తా అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన వివరించారు.

ప్రెసిడెంట్ కెనెడీ సాన్‌జోస్ రాక

లాటిన్ అమెరికా రాజ్యాల అధ్యక్షులతో చర్చలుజరిపే నిమిత్తం

సాన్‌జోస్ (కోస్టారికా), మార్చి 18— ఆదు లాటిన్ అమెరికన్ రాజ్యాల అధ్యక్షులతో చర్చలు జరిపే నిమిత్తం ప్రెసిడెంట్ కెనెడీ నేడిక్కడకు వచ్చారు. ఆయన వెంట విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్, ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు కూడా ఉన్నారు.

లాటిన్ అమెరికన్ రాజ్యాల అధ్యక్షులతో తాను జరిపే చర్చలలో ఆర్థిక సమస్యలను పరిశీలించగలమని శ్రీ కెనెడీ చెప్పారు.

అయితే ఫైడెల్ కాస్ట్రో ప్రభుత్వంపై తీసికొనే చర్యలవల్ల లాటిన్ అమెరికన్ రాజ్యాలవారు ఆతృత చెందుకున్నట్టు తెలుస్తున్నది.

ఉన్నిశాలువల సుంకంపై రిబేటు

న్యూఢిల్లీ, మార్చి18— ఉన్నిశాలువల తయారీకి సంబంధించిన అన్నిరకాల వస్తువులపై విధించిన కేంద్ర ఎక్సైజు సుంకాలకు అడ్‌హాక్ రిబేటును మంజూరు చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ రిబేటు శాలువలను ఎగుమతి చేసేవారికే వర్తిస్తుంది. కిలోగ్రాము బరువుగల ఉన్నిశాలువలపై 2 రూపాయల 25 నయాపైసల రిబేటును నిర్ణయించారు.

ఉన్ని శాలువలను తయారు చేసేవారు రిబేటుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొనడానికి సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కంట్రోలర్‌ను కలుసుకొనవచ్చునని ప్రకటించారు.



మొన్న 14 వ తేదీన విజయవాడలో జరిగిన ఇండో-జర్మన్ మిత్ర మండలి సమావేశంలో శ్రీ టి. జె. ఎం. విల్సన్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

నదీజలాల వివాదం:

పార్లమెంటు సభ్యుల కృషి వైఫల్యం

న్యూఢిల్లీ, మార్చి 18—

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ విషయమై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని సాధించే కృషిలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరులకు చెందిన ఆరుగురు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల బృందం విఫలమైనది.

విభిన్న అభిప్రాయాలను సమన్వయం చేయడానికి తాము ఎంతగానో యత్నించినప్పటికి ఆమోద యోగ్యమైన పరిష్కార మార్గం లభ్యం కాలేదని ఈ బృందం కేంద్ర నీటి పారుదల విద్యుత్శక్తి శాఖా మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంకు తెలియ జేసింది.

ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, డాక్టర్ కె. ఎల్. రావు, మహారాష్ట్రకు చెందిన శ్రీ ఎ. పి. సింధే, శ్రీ ఎస్. డి. పాటిల్, మైసూరుకు చెందిన శ్రీ ఆర్. జి. దూబే, శ్రీ హెచ్. దేవప్పగౌడ్లు వున్నారు.

కృష్ణా - గోదావరి నదీజలాల పంపిణీ విషయమై ఈ మూడు రాష్ట్రాల మధ్య చిరకాలంగా అపరిష్కృతంగావున్న వివాదానికి ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సాధించే నిమిత్తం వారు గత రెండు వారాలలో దాదాపు 36 గంటలసేపు ఇష్టాగోష్ఠి తర్చలను జరిపారు.

కేంద్ర నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖ ఇక ఈ నదీజలాల సమస్యను గుల్జారీలాల్ కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని పరిశీలన జరిపి, తన నిర్ణయాన్ని ప్రకటించ గలదని భావిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో పాటు గుల్జారీలాల్ కమిషన్ నివేదికను త్వరలోనే లోక సభకు సమర్పించ గలరని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ

20 వ తేదీన బొంబాయి రాక

బొంబాయి, మార్చి 18— ప్రధాని నెహ్రూ ఈ నెల 20 వ తేదీన బొంబాయి వచ్చి రెండు రోజులుంటారు.

ఆరోజు సాయంత్రం ఆయన చెంబర్‌లో సెంట్రల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. చౌపతిలో ఏర్పాటయ్యే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఈ సభలో జాతీయ రక్షణనిధి నిమిత్తం ప్రధాని నెహ్రూకు పర్సు బహూకరించబడుతుంది.

మరునాడు శ్రీ నెహ్రూ ఎస్. డి. డి. మహిళల యూనివర్సిటీ కొత్త భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ గుప్త ఆరోగ్యస్థితి

ఐందరు, మార్చి 18—కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీం, జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ ఉపేంద్రరావు, జిల్లా మద్య నిషేధ శాఖాధికారి శ్రీ కె. నరసింహారావులు నేడు యిక్కడి ప్రభుత్వ ఆసుపత్రికివెళ్ళి నీరాలైసెన్సులు రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి నిరశన దీక్ష సాగిస్తున్న శ్రీ మానేపల్లి మల్లికార్జున గుప్తను చూశారు.

అధికారులు తనకు బలవంతంగా ఆహారం ఎక్కించడంవంటి చర్యలు సాగిస్తున్నందుకు నిరసనగా శ్రీ గుప్తా మౌనవ్రతం కూడా పాటిస్తున్నందున ఆయన కలెక్టరుకు తన అభిప్రాయాలను వలకపై వ్రాసి చూపించారు.

శ్రీ గుప్తా బాలా నీరసంగా వున్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, మార్చి 18—

ఓపెనింగ్	...	34.82
క్లోజింగ్	...	34.83

దేశంలో కొత్త రక్షణ పరిశ్రమల స్థాపన

రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరినట్టు రాజ్యసభలో శ్రీ రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18—

రక్షణ పరికరాలను ఉత్పత్తిచేసే కొత్త కర్మాగారాల స్థాపనకై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరామని కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీయుతులు సీతారామ్ జైపురియా, అబ్దుల్ మనీలు అడిగిన నురోక ప్రశ్నకు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ సమాధానమిస్తూ ఈ కొత్త కర్మాగారాలను ఏమే ప్రాంతాలలో స్థాపించ గలరన్న విషయాన్ని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వెల్లడించడం మంచిది కాదని అన్నారు.

రష్యానుంచి మరికొన్ని విమానాల కొనుగోలుకు నిర్ణయం

రష్యానుంచి మరికొన్ని రవాణా విమానాలు కొనుగోలుకు భారతప్రభుత్వం ఆర్డర్లను యిచ్చినదని, వాటిలో కొన్ని అప్పుడే ఇండియా వచ్చినవని, మిగిలినవి త్వరలోనే రాగలవని శ్రీ చవాన్ తెలియ జేశారు.

బంగారపు బాండ్ల కొనుగోలుకు ప్రభుత్వం హామీ: ఆర్థిక మంత్రి వివరణ

బంగారం బాండ్లను కొనుగోలు చేసేవారు ఆ బంగారం తమ కెలా లభించినదో తెలుపనక్కర లేదన్న ప్రభుత్వం హామీ బంగారపు కంట్రోల్ ఉత్తరువుల క్రింద తమ బంగారం నిల్వలనుప్రకటించేవారికి వర్తించదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోకసభలో వివరించారు.

కొన్ని షరతులకు లోబడి అభరణాలను ఎగుమతి చేయవచ్చునని ఆయన చెప్పారు.

సింగపూరు ప్రభుత్వ గౌరవ బిరుదాలను పొందిన 102 మందిలో భారత వర్తకుడు శ్రీ కె. ఏ. భాస్కర్ ఒకరని సింగపూరు వా[illegible]

విజయవాడలో గూడ్సు వ్యాగన్‌కు అగ్నిప్రమాదం

విజయవాడ, మార్చి 18— విజయవాడ రైల్వే స్టేషన్‌లోని నైఋతి గూడ్సు షెడ్‌వద్ద నేటి మధ్యాహ్నం ఒక గూడ్సు వ్యాగన్‌కు అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ వ్యాగన్‌లో కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు వున్నవి. అగ్నిమాపక దళంవారు వెంటనేవచ్చి మంటలను అదుపులో పెట్టారు. రైల్వే డివిజన్ ఆఫీసు సమీపంలో కూడా అగ్ని ప్రమాదం జరిగి, రికార్డులకు స్వల్పంగా నష్టం సంభవించినట్టు తెలుస్తున్నది.

మొజాంబిక్ భారతీయులు

మరి 500 మంది బొంబాయిరాక

బొంబాయి, మార్చి 18—తూర్పు ఆఫ్రికాలోని పోర్చుగీసు పలస ప్రాంతమైన మొజాంబిక్ నుంచి 500 మంది భారతీయులు బ్రిటిష్ ఇండియా నౌక 'సిధాన' లో ప్రయాణం చేసి మొన్న ఇక్కడకు చేరుకున్నారు. సిధాన నౌక క్రిందటి మాసంలో దార్ ఎస్‌సలామ్ నుంచి, మొత్తం 800 మంది భారతీయులను తీసుకుని వచ్చింది. వీరిలో మూడు వందల మంది పోర్ బందర్‌లో దిగిపోయారు. మిగతావారు బొంబాయి వచ్చారు.

ఫిబ్రవరి 28వ తేదీనుంచి. పోర్చుగీసు ప్రభుత్వం పాస్‌పోర్టులు, లేదా ఆక్కడ జన్మించిన వారికి మాత్రమే వుండడానికి అంగీకరిస్తున్నారని తిరిగి వచ్చిన వారు తెలియజేశారు.

బొంబాయి చేరిన విద్యార్థులు కేంద్ర విదేశ వ్యవహారాల ఉద్యోగికి ఒక మెమొరాండం సమర్పించారు.

సిరియా ప్రభుత్వానికి బ్రిటన్, అమెరికా, సూడాన్‌ల గుర్తింపు

లండన్, మార్చి 18— సిరియా కొత్త ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించింది. ఈ ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించినట్టు వాషింగ్టన్‌లో విదేశాంగ శాఖ మొన్న ప్రకటించింది.

సూడాన్ ప్రభుత్వం కూడా గుర్తించిందని డమాస్కస్ రేడియో మొన్న తెలియజేసింది.

సిరియా ప్రభుత్వం ప్రజల ప్రతినిధి వర్గాలు త్వరలో అరబ్ రిపబ్లిక్, ఇరాక్, అల్జీరియా, ఎమెన్‌ల రాజధానులను సందర్శించాలని సిరియా కొత్త మంత్రివర్గం మొన్నరాత్రి నిర్ణయించింది.

సిరియా కొత్త ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు 12 దేశాలు గుర్తించాయి.

డమాస్కస్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

డమాస్కస్ యూనివర్సిటీని తెరిచి మొన్న తెరచిన సందర్భంలో విద్యార్థులు కొత్త ప్రభుత్వాన్ని బలపరుస్తూ ప్రదర్శనలు జరిపారు.

ప్రభుత్వ భవనంపై ఎగుర వేసిన అయిదు అరబ్ దేశాల పతకాలలో అరబ్ రిపబ్లిక్ పతాకం కూడా వుంది.

సిరియా, ఈజిప్టుల మధ్య విమానయానం

1961 సెప్టెంబర్‌లో ఈజిప్టు నుంచి సిరియా విడిపోయిన తర్వాత ప్రథమంగా మొన్న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమైనవి.

ఉభయ దేశాల మధ్య టెలిగ్రాఫ్ సంబంధాలు కూడా పునరుద్ధరించబడినవి.

భూటాన్ ప్రధాని శ్రీ డోర్జీ

కలకత్తా, మార్చి 18— భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మేడోర్జీ కారింపాంగ్ వెడుతూ నేటి ఉదయం ఇక్కడినుంచి విమానంలో జయలుదేరి దార్జిలింగ్ వెళ్ళారు.

ఆయన బుధవారంనాడు జరగనున్న సిక్కిం మహారాజ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరుకావడానికి లేపు గాంగ్‌టక్ చేరుకుంటారు.

"చైనా-పాకిస్తాన్ ఒప్పందం అక్రమం"

సమితి భద్రతా సంఘానికి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, మార్చి 18—

చైనాతో పాకిస్తాన్ ఇటీవల కుదుర్చుకున్న సరిహద్దు ఒప్పందం పట్ల నిరసన తెలుపుతూ ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘానికి ఇండియా ఒక లేఖ వ్రాసింది.

భద్రతా సంఘం అధ్యక్షునికి ఈ నెల 16 వ తేదీన ఈ లేఖ వ్రాయబడింది.

చైనాతో కలసి పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా 1948 వ సంవత్సరం జనవరి 17 వ తేదీ నాటి భద్రతా సంఘం తీర్మానం ప్రాతిపదికను, 1949 ఆగస్టు 13 నాటి సమితి కమిషన్ తీర్మానాన్ని అది తనకు తానుగా తారుమారు చేసినదని, అలా తారుమారు చేయడంలో తనకు అనుకూలంగానే గాక నురోక దురాక్రమణదారు అయిన చైనాకు కూడా అనుకూలంగా వ్యవహరించినదని ఇండియా తన లేఖలో వివరించింది.

ఈ లేఖను భద్రతా సంఘం అధ్యక్షునికి సమితిలోని ఇండియా శాశ్వతిక ప్రతినిధి వ్రాశారు.

దురాక్రమణదారు అయిన పాకిస్తాన్ తాను ఆక్రమించిన భాగాన్ని బాధ్యత చేయవలసివుండగా దాని పై యాజమాన్యాన్ని వహించడమేగాక, చైనాతో కలసి ఇండియా సార్వభౌమత్వానికి భంగంకలిగే విధంగా ప్రవర్తించినదని ఆయన ఈ లేఖలో పేర్కొన్నారు.

ఈ లేఖను నేడిక్కడ విడుదలచేశారు.

ఇండియా సార్వభౌమత్వాన్ని, 1948 జనవరి 17 వ తేదీనాటి భద్రతా సంఘం తీర్మానాన్ని ఉల్లంఘిస్తున్నట్టు పూర్తిగా తెలిసివుండి కూడా ఉద్దేశ పూర్వకంగానే పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకొన్నదని ఈ లేఖ స్పష్టంచేసింది.

ఉప ఎన్నికలు: మద్రాసు కమ్యూనిస్టుల వైఖరి

కాంగ్రెసు అభ్యర్థులను బలపరచడానికి నిర్ణయం

మదాసు, మార్చి 18—తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం త్వరలో జరుగనున్న ఉప ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టరాదని నిశ్చయించింది.

స్వతంత్ర, డి. ఎం. కె వంటి అభివృద్ధి నిరోధక పక్షాలను ప్రజలనుంచి వేరు చేయడానికి కాంగ్రెసు అభ్యర్థులను బలపరచాలని కూడా ఈ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ సమావేశం మార్చి 10, 11, 12 తేదీలలో మన్నార్‌గుడిలో జరిగింది.

అరిస విధానానికి విరుద్ధంగా అమెరికాతో సైనిక సంధిని కుదుర్చుకొనాలని ప్రచారం చేస్తున్న రాజాజీ ఎక్కడకు వెళ్లినా అక్కడ నల్లజెండా ప్రదర్శనలు జరపాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

మార్చి 31వ తేదీన కుంభకోణం పట్టణ ప్రతికూల దినోత్సవాన్ని, ఏప్రిల్ 7వ తేదీన తమ నాయకుల విడుదలకోరే దినోత్సవాన్ని జరపాలని కూడా పార్టీ నిశ్చయించింది.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు

పరిశీలన జరపాలని అసెంబ్లీలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 18—

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి గల అవకాశాలను గురించి పరిశీలన జరిపి ఒక ముసాయిదాను రూపొందించాలని, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య నేడు అసెంబ్లీలో సూచించారు.

పరిశ్రమల శాఖ బడ్జెట్‌పై చర్చ జరిగిన సమయంలో శ్రీ కొండయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పురోగతికి కేంద్రం పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నదనడం సబబుకాదని అన్నారు.

లైసెన్సులను రాజకీయ దృక్పథంతోనో లేక అవసరం లేని వారికో యివ్వడం జరుగుతున్నదని ప్రజలలో ఒక అభిప్రాయం వున్నదని, ఇక లైసెన్సులను యివ్వకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో స్టెయిన్‌లెస్ స్టీల్ పరిశ్రమల స్థాపనకు నాలుగు లైసెన్సులను ఎందుకుమంజూరు చేయవలసివచ్చినదని ఆయన అడిగాడు.

లైసెన్సు పొందినవారు తమ లైసెన్సులను సక్రమంగా వినియోగిస్తున్నారా లేక ముడి సరుకును హెచ్చుధరలకు అమ్ముకొంటున్నారా అన్న విషయాన్ని గురించి సమగ్రమైన దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

లఘు పరిశ్రమల విషయంలో జారీ చేసిన లైసెన్సులలో సూటికి 50 దుర్వినియోగ మవుతున్న అభిప్రాయం కూడా ఒకటున్నదని ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చర్చను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధివల్ల కేంద్రం సవతితల్లి ప్రేమను చూపిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తమైన ఆందోళనను చేయనిచే కేంద్రం ఎక్కువ పరిశ్రమలను మనకు కేటాయించదని ఆయన అన్నారు.

ప్రభుత్వ లైసెన్సింగ్ విధానాన్ని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ, హైదరాబాద్‌లో రిజర్వ్ బ్యాంకి శాఖను ఏర్పాటు చేయాలని, భారీ పరిశ్రమలకు, మధ్య తరగతి పరిశ్రమలకు ఎక్కువ నిధులను కేటాయించాలని సూచించారు.

శ్రీ కె. నాగభూషణరావు మాట్లాడుతూ పారిశ్రామిక వాటికలలో ఉత్పత్తి అయ్యే సరకులను స్థానిక పారిశ్రామికులకే కొనుగోలు చేయాలని చెప్పారు.

జాళి పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక సహాయ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్నూర్, సిర్‌సిల్క్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసికొనాలని ఆయన సూచించారు. పారిశ్రామికాభివృద్ధికి ఉన్న అధికార సంస్థాన్ని నియమించాలని ఆయన సూచించారు.

ఆంధ్ర పట్ల కేంద్రం అనుసరిస్తున్న సవతి తల్లి వైఖరిని శ్రీ జి. రామస్వామి రెడ్డి కూడా విమర్శించారు.

శ్రీ ఎల్. లక్ష్మీదాసు ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల డైరెక్టర్లుగా శాసన సభ్యులను నియమించాలని చెప్పారు. కంట్రోల్ వస్తువులు కంట్రోల్ ధరలకు ఎందుకు లభించడం లేదో దర్యాప్తు చేయాలని కంట్రోల్ వస్తువులను సహకార సంఘాల ద్వారా ఎందుకు చేయాలని ఆయన అన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి రాష్ట్రంలోని ఫ్యాక్టరీలు పూర్తి స్థాయిలో మేరకు పని చేయడంలేదని విచారం వెలిబుచ్చారు

శ్రీ కె. రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మరమగ్గాల సంఖ్యపెంచి, వాటి వుత్పత్తిపెంచి గరిష్ఠ పరిమితిని విధించాలని మరమగ్గాల ద్వారా కొన్ని ప్రత్యేక రకాల వస్త్రాలను మాత్రమే ఉత్పత్తి చేసేటట్టు చూడాలని సూచించారు.

చేనేత పారిశ్రామికుల ప్రయోజనార్థం డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని టీవర్స్ కాలనీలో ఇంటి అద్దెను తగ్గించాలని కూడా ఆయన కోరారు. ఖాదీబోర్డు కార్యకలాపాలు సంతృప్తికరంగా లేవని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో చేనేత పరిశ్రమ అభివృద్ధికై కేటాయించిన నిధులను పూర్తిగా ప్రభుత్వం వినియోగించలేదని శ్రీ జి. ఎల్. నరసింహారావు అడిగినప్పుడు, చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వం చేసే సహాయం కొన్ని వర్గాలవారికి మాత్రమే అందుతున్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర, హైదరాబాద్ చేనేత సహకార సంఘాలను విలీనం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సింగరేణి గనులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా: మంత్రి వివరణ

చర్చకు ముందు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సింగరేణి గనుల విషయంలో ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈక్విటీ పెట్టుబడి, ఋణరూపంలో పెట్టుబడి 1 : 2 నిష్పత్తిలో వుండాలని అంగీకరించబడినదని చెప్పారు.

దానివల్ల అనుమతించిన మూలధనం కొమ్మిది కోట్ల రూపాయలకు పెరగవలసి వుందని, దీనిలో రాష్ట్రప్రభుత్వం వంతు 5.4 కోట్ల రూపాయలని, కేంద్రప్రభుత్వం వంతు 3.6 కోట్ల రూపాయలని, ఈ పెట్టుబడి అంతా వృద్ధిని ప్రణాళికలోనే జరగవలసి వుందని ఆయన అన్నారు.

ఈ కొమ్మిదికోట్ల రూపాయల మూలధనంలో ఆంధ్ర తన వాటాను చెల్లించుకొనడానికి వీలుగా 1964-65 లో ఒక కోటి రూపాయలను 1965-66 లో మిగిలిన రెండు కోట్ల రూపాయలను ఋణరూపంలో చెల్లించడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని, ప్రస్తుతం శాస్త్రి ప్రభుత్వానికి వున్న 44 లక్షల రూపాయల ఋణాన్ని కూడా ఈక్విటీ పెట్టుబడి ధనం క్రింద మారుస్తారని ఆయన వివరించారు.

భారత ప్రభుత్వం నుంచి లభించే ఋణ సహాయం విషయంలో ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు సంబంధించిన నిబంధనలే సింగరేణి గనులకు కూడా వర్తిస్తాయని ఆయన అన్నారు.

సోమశిలవద్ద అణువిద్యుత్ కేంద్రం

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం స్థాపనకు హామీ యిచ్చారని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు.

అణు విద్యుత్ కేంద్రాన్ని మద్రాసు రాష్ట్రంలోనే స్థాపించడానికి కేంద్రం నిర్ణయించినట్టు వార్తలు వచ్చినప్పటికి, శ్రీశైలం సమీపంలోని సోమశిలవద్ద మరొక కేంద్రాన్ని స్థాపించాలన్న ప్రతిపాదన భారత ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన చెప్పారు.

హైదరాబాద్ సమీపంలో గ్లాస్ ఫ్యాక్టరీ నిర్మాణానికై రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి నిధిని దరఖాస్తును కేంద్రం ఆమోదించినదని ఆయన అన్నారు.

గ్రాఫైట్ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పరిశోధన కేంద్రాన్ని రాజమండ్రిలోను, లఘు పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన పరిశోధన కేంద్రాన్ని విజయవాడలోను స్థాపించామని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని నాలుగు ప్రయివేటు పారిశ్రామిక వాటికలకు, నికారాబాద్, హైదరాబాద్‌లలోని రెండు పారిశ్రామిక వాటికలకు, రెండు గ్రామీణ పారిశ్రామిక వాటికలకు 1963-64 బడ్జెట్టులో 47.6 లక్షల రూపాయలను కేటాయించామని ఆయన చెప్పారు.

ఒరిస్సాలో సాంస్కృతిక కార్యక్రమాలు

నిర్వహణకై ప్రత్యేకంగా డైరెక్టరేట్ ఏర్పాటు

భువనేశ్వర్, మార్చి 18—రాష్ట్రంలోని పురావస్తు పరిశోధనాలు ప్రాచీన వ్రాతప్రతులు, మ్యూజియం, ఆధునిక భారతీయ భాషల అభివృద్ధి, నృత్య, నాటక, సంగీత, లలిత కళలు, క్రీడారంగం శాఖలను నిర్వహించే నిమిత్తం సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరేట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఒరిస్సా ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన గెజెట్‌లో పై విషయాన్ని తెలియజేసింది.

కొత్తగా ఏర్పాటు చేసిన ఈ విభాగం వారు, విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వినోద యాత్రలు జరపడానికి కూడా బాధ్యత వహించగలరని, సాహిత్యం, తదితర కళాచరిత్రలు కూడా, నిరి నిర్వహణలోనే వుండగలవని గెజెట్‌లో ప్రకటించారు.

లేబర్ పార్టీ అధికారంలోకి వస్తే...

దక్షిణాఫ్రికాకు ఆయుధాలను ఎగుమతి చేయదట

లండన్, మార్చి 19—వచ్చే ఎన్నికలలో లేబర్‌పార్టీ అధికారంలోకి వస్తే దక్షిణాఫ్రికాకు ఆయుధాల ఎగుమతిని నిషేధిస్తుందని లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ మొన్న ఇక్క

నంద్యాలలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

నంద్యాల, మార్చి 19— స్థానిక గ్రామ సేవక శిక్షణ కేంద్రంలో 14 వ తేదీన గ్రామసహాయకుల శిక్షణ శిబిరానికి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరం 25 వ తేదీవరకు జరుగుతుంది.

నంద్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

గ్రామసేవక శిక్షణ కేంద్రపు ప్రిన్సిపాల్ శ్రీ జి. నరసింహమూర్తి ప్రసంగిస్తూ గ్రామసహాయకులకు శిక్షణ ఇచ్చుటలో తన శక్త్యానుసారం పాటుపడగలనని అన్నారు.

పరిషత్ చైర్మన్ శ్రీమద్దూరి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ పంచాయతీ రాజ్యం అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. గ్రామ సహాయకులు శిక్షణానంతరం గ్రామరక్షకులుగా తమ బాధ్యతను గుర్తించి గట్టిగా కృషిచేయవలసిందిగా ఆయన ఉద్బోధించారు.

శ్రీ వి. రామలింగారెడ్డి వందన సమర్పణ చేశారు.

గోపన్నపాలెంలో మహిళా శిక్షణశిబిరం

ఏలూరు, మార్చి 19— ఇక్కడకు 6 మైళ్ళ దూరంలో వున్న గోపన్నపాలెంలో కృషీయ ప్రాంతీయ యువజన (మహిళల) కార్యకర్తల శిక్షణ తరగతులు 4 వ తేదీ నుంచి 13 వ తేదీవరకు నిర్వహించ బడ్డాయి. మహిళలకు గృహకృత్యాలలోను, గ్రామీణ వలంటీరు రక్షణ కార్యకలాపాలలోను శిక్షణ తరగతుల లక్ష్యం.

ఈ సందర్భంలో జరిగిన స్నాతకోత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి కళ్యాణి నాయర్ తమ స్నాతకోపన్యాసంలో ఇక్కడ కార్యకర్తలు గడించిన అనుభవాన్ని గ్రామీణ ప్రాంతాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీమతి నాయర్ యోగ్యతా పత్రాలనుకూడా బహూకరించారు.

ఇంతకుముందు గ్రామసేవక శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ పి. వై. చిదానందటి వదన్యులకు స్వాగతం చెప్పారు. జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ యన్. గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ చైనా దురాక్రమణను వివరించారు. శ్రీమతి పోడూరి పద్మావతి వందన సమర్పణ చేశారు.

ఈ సందర్భంలో శిక్షణ కేంద్రం నిబ్బంది 75 రూపాయలు రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు.

రాజేంద్రప్రసాద్‌కు మంగళగిరి మండల కాంగ్రెసు జోహార్లు

మంగళగిరి, మార్చి 19— మంగళగిరి మండల కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘం వారు 13 వ తేదీన సంఘ కార్యాలయంలో శ్రీ జక్కా వెంకటరత్నంగారి అధ్యక్షతక్రింద సమావేశమై డాక్టర్ రాజేంద్రప్రసాద్ అకాల మరణానికి సంతాపం తెల్పుతూ వారి ఆత్మశాంతి అయిదు నిమిషాలు నిశ్శబ్దంగా ప్రార్థన చేశారు.

సంతాప సూచకంగా వారం రోజులు సంఘ కార్యాలయం మీద గాంధీటోపీకవర్ల వున్న త్రివర్ణ పతాకాలను సగంవరకు శ్రీ వి. ఎన్. స్వామి దించారు. రాజర్షి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు. సభకు శ్రీ దామర్ల రమాకాంతరావు (ఎం. ఎల్. సి.) హాజరయ్యారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 18—

వెండి 1 కిలో గ్రాము	294-00
,, 10 గ్రాము	2-92

బొంబాయి మార్కెట్

ఆముదం	160-50
వేరుశనగ	211-00
అవిసెగింజలు	32-69
పత్తి గింజలు	95-95

ధాన్యం

పాత అక్కుళ్ళు ధాన్యం 75 కిలో	27-00
కొత్తవి	24-00
పాత యన్. కె. కె. ధాన్యం ..	29-00
పాత 24 నెంబరు ధాన్యం ..	33-00 34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 ,, బుగల	24-00
పాత అక్కుళ్ళు బియ్యం 100 కిలో	57-00
పాత యన్. కె. కె. .. 100 కిలో	62-00
పాత నెంబర్లు .. 100 కిలో	73-00
కొత్త అక్కుళ్ళు .. 100 కిలో	48-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	195-00
పాతవి	245-00
రాజమండ్రిలో కొత్తవి	190-00
పాతవి	220-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	175-00
పండువి	220-00
పాలకొల్లులో కొత్తవి	175-00
,, పాతవి	230-00

పొగాకుపై అధిక పన్నులు

హీరామండలం వర్తకుల అభ్యర్థన

హీరామండలం, మార్చి 19— స్థానిక పొగాకు వర్తకులు, చుట్టల ఉత్పత్తిదారుల సమావేశం శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది.

దేశంలో ముడిపొగాకుపై కేంద్ర ప్రభుత్వం విధించ సంకల్పించిన అధిక పన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు రెండు రూపాయల వరకు అదనపు పన్నుల పరిమితిని పెంచాలని వారు అభ్యర్థించారు.

గూడూరుబ్లాకురక్షణ మండలి సమావేశం

విరివిగా విరాళాలివ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి

గూడూరు, మార్చి 19—గూడూరుబ్లాకు రక్షణ మండలి సమావేశం, సమితి అధ్యక్షులు శ్రీ వేమారెడ్డి రామకంద్రారెడ్డి అధ్యక్షతన సమితి కార్యాలయంలో జరిగింది.

నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ గూడూరుబ్లాకు ప్రజా రక్షణ మండలి సభ్యులను, పంచాయతీ సమితి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆర్థిక స్తోమతుగల రైతులు ముందుకువచ్చి రక్షణ నిధికి విరాళాలు యివ్వాలని విజ్ఞప్తి చేశారు

సభాప్రారంభంలో తనకు వేయబడిన పూలమాలను జిల్లాకలెక్టరు వేలం వేయగా కంకటపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దువ్వూరు బసిరామిరెడ్డి 216 రూపాయలకు పాడారు. ఈపాట మొత్తాన్ని రక్షణ నిధికి జమకట్టారు.

ఏలూరు వాటర్ వర్క్స్

చెడిపోవడంవల్ల ఒక పూట మంచినీటికి ఇబ్బంది

ఏలూరు, మార్చి 19— గత మంగళవారం సాయంత్రం ఏలూరు పట్టణానికి చెందిన వాటర్ వర్క్స్ చెడిపోవడంవల్ల నాలుగు గంటలసేపు మంచినీటికోసం ప్రజలు చాలా ఇబ్బంది పడిపోయారు.

ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి పట్టణానికి పురపాలక సంఘంవారు నీరు సరఫరా చేసేవారు. అటువంటిది రాత్రి 7 గంటల వరకు వంపులద్వారా నీరు రాకపోవడంవల్ల వందలాది స్త్రీలు ఎంతో దూరం నడచివెళ్ళి మంచినీటి చెరువులనుంచి నీరు తెచ్చుకొన్నారు. అయితే సకాలంలో మునిసిపాలిటీవారు యంత్ర భాగాలను విజయవాడ నుంచి తీసుకొని వచ్చి వాటర్ వర్క్సు మరమ్మత్తు చేశారు.

ఏలూరు కిండర్ గార్డెన్ పాఠశాల వార్షికోత్సవం

ఏలూరు, మార్చి 19—ఈనెల 17వ తేదీ సాయంత్రం ఏలూరు కిండర్ గార్డెన్ పాఠశాల వార్షికోత్సవం ఇక్కడ ఆకర్షణీయంగా జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ సభకు అధ్యక్షత వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ కిండర్ గార్డెన్ పాఠశాల సాధించిన అభివృద్ధికి సంతోషం వ్యక్తపరిచారు. ఇటువంటి విద్యాసంస్థలకు ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు సత్యనారాయణచౌదరి కూడా ప్రసంగించారు.

అనంతరం పిల్లలు నాటికలు, నాట్యప్రదర్శనాలు జరిపారు. శ్రీమతి వెంకట రమణరెడ్డి జ్ఞాపకములను అందజేశారు.

సభకు ముందు శ్రీమతి విమలాదేవి సదస్యులకు స్వాగతంచెప్పారు.

ఈ ఉత్సవానికి అనేకమంది శ్రీ పురుషుల హాజరయ్యారు. ఈ సందర్భంలో నే "పేరెంట్స్ డే" కూడా జరిగింది.

విజయవాడ, మార్చి 19—కృష్ణా జిల్లా కబడ్డీ పోటీలు 28 వ తేదీనుంచి పటమటలో జరుగునని, పోటీలలో పాల్గొన దలచినవారు 23 వ తేదీ లోగా ఈ క్రింది చిరునామాకు దరఖాస్తులు పంపాలని కార్యదర్శి తెలియజేస్తున్నారు. "ఎం. వెంకటేశ్వరరావు. కార్యదర్శి, హనుమాన్ క్లబ్, పటమట. విజయవాడ-6"

"నీరా సంఘాలను రద్దు చేయాలి"

బందరు సభలో విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 19 — శ్రీ మానేపల్లి మల్లికార్జున గుప్తగారి దీక్ష సందర్భంలో స్థానిక బలరామునిపేట హరిజనవాడలో 17 వ తేదీన శ్రీ కొల్లూరు చిరంజీవులు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

శ్రీయుతులు లంకపల్లి వెంకట్రామయ్య (జిల్లా హరిజన సేవాసంఘం అడ్మినిస్ట్రేటర్), కె. రాజాసింగ్, కొడాలి ఎలీషా, టి. ప్రకాశరావు, బండారి మహాలక్ష్మయ్య తదితరులు సభలో ప్రసంగించారు.

ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని సక్రమ పద్ధతులలో అమలుజరపాలని, నీరా సంఘాలను రద్దుచేయాలని సభలో తీర్మానించారు.

15 వ తేదీన బందరు తాలూకా చిట్టిగూడూరులో జరిగిన వేరొక సభకు శ్రీ కనకపల్లి అంజయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో కూడా కొన్ని తీర్మానాలు చేశారు.

నెల్లూరు గాంధీమిషన్ అభ్యర్థన

నెల్లూరు గాంధీమిషన్ వారు శ్రీ ఎ. ఆర్. కె. బహ్మానందరావు అధ్యక్షతను సమావేశమై, నీరా లైసెన్సుల రద్దుకు, మద్యపాన నిషేధం సక్రమంగా అమలుజరపాలని ప్రాయోపవేశం చేస్తున్న శ్రీ మానేపల్లి మల్లికార్జున గుప్తకు ఆయురారోగ్యాలు కలగాలని తీర్మానించారు.

మద్యపాన నిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుజరపాలని, నీరా లైసెన్సులు తొలగించాలని, శ్రీ గుప్తగారి నిరశన దీక్షను విరమింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

డాక్టర్ పాపారావు, శ్రీ అప్పల ఆంజనేయులుగుప్త, శ్రీమతి ఎ. పి. లక్ష్మీదేవి ప్రసంగించారు.

డాక్టర్ టి. వెంకటేశ్వరరావు ప్రకటన

గుడివాడకు చెందిన డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు 16వ తేదీన బందరులో శ్రీ గుప్తగారిని చూసి వచ్చి ఈ విధంగా తెలియజేస్తున్నారు.

"శ్రీ గుప్తగారు మొఖవికాసం తగ్గి బహు నీరసంగా వున్నారు. శరీరం శుష్కించిపోయినది. వారికి బలవంతంగా ఆహారం మిచ్చుటచే మానసికంగా బాధ పడుతున్నట్లు తెలిసారు. మౌనవ్రతంలో వుండడంవల్ల భావప్రకటన స్పష్టంగా జరగడం లేదు.

"ఇట్టి విషమపరిస్థితిలో ప్రభుత్వం వెంటనే వారిని ప్రాయోపవేశంనుంచి విరమింపజేయడం సముచితం. వారు కోరునది మద్యపాన నిషేధం గట్టిగా అమలుజరుపటమే. దీనికి ప్రజలలో చైతన్యం, కల్గించడానికి ప్రభుత్వం, సాంఘిక సంస్థలు, సంఘ సంస్కర్తలు తీవ్రకృషి చేయాలి."

గుంటూరులో సమాచార కేంద్రం

జిల్లాకలెక్టరుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు మార్చి 19— జిల్లా సమాచార కేంద్రానికి గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ప్రభాకుమార్ 16 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ జి. నరసింహమూర్తి స్వాగతం చెప్పారు.

జిల్లాలో సమాచారాన్ని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సేకరించి, ప్రదర్శించడం ఈ కేంద్రం లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.

ఈ సమాచార కేంద్రం ప్రాముఖ్యం పెరుగుతుందని, ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో యదార్థ విషయాలను ప్రజలకు అందజేయడంలో ఈ కేంద్రం తోడ్పడాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.

చిలకలూరిపేటలో హరికథా కాలక్షేపం

చిలకలూరిపేట, మార్చి 19 — చిలకలూరి పేటలో గల పండరీపురంలో శ్రీ గబ్బిటి సుందరరామయ్యగారి సత్రం వద్ద 14 వ తేదీ నుంచి తెనాలి తాలూకా నందివెలుగు వాస్తవ్యులు "హరికథా విశారద" బ్రహ్మశ్రీ కంఠభొట్ల వీరరాఘవశాస్త్రి భాగవతులు ప్రతిరోజూ రాత్రి 8-30 గంటలకు శ్రీ మద్రామాయణ హరికథ చెప్పుతున్నారు.



ప్రముఖ చిత్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటరు అయిన శ్రీ తారాచంద్ బార్‌జాత్య కుమారుడు శ్రీ రాజ్‌కుమార్ బార్‌జాత్యకు, శ్రీ సౌభాగ్ మాల్జీ పట్నీ కుమార్తె చి॥ సౌ॥ సుధ కునూరికి ఇటీవల జైపూర్‌లో వైభవంగా వివాహం జరిగినప్పటి ఫొటో



సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎన్. సుబ్రహ్మణ్యం మొన్న ఏలూరులో "కమ్యూనిస్టు చైనా నిజస్వరూపం" గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నప్పటి చిత్రం

బంగారం కంట్రోల్ విధానాలకు నిరసన

రాష్ట్రంలో మరి కొన్నిచోట్ల హర్తాళ్

రాజమండ్రి, మార్చి 19— రాజమండ్రి వాణిజ్య మండలి ఆదేశానుసారం మొన్న శుక్రవారం ఇక్కడ స్వర్ణకారులపట్ల సానుభూతి సూచకంగా దుకాణాలు మూసివేయబడ్డాయి.

పట్టణంలోగల 56 బంగారు దుకాణాలు, 25 వెండి దుకాణాలు, 15 ద్రావకం కొట్లు మూసివేయబడ్డాయి.

ఒంగోలు

రాష్ట్ర సువర్ణ రజత వర్తక సంఘం అనతి ప్రకారం 14 వ తేదీ నుంచి సువర్ణ, రజత రత్నవర్తకులు దుకాణాలు మూసివేసి సువర్ణ నియంత్రణ విధానానికి నిరసనగా హర్తాళ్ మూడురోజులపాటు జరిపారు.

ఘంటసాల

బంగారం కంట్రోల్‌పట్ల నిరసనగా కృష్ణాజిల్లా ఘంటసాలలో పూరేగింపు జరిపారు. వృత్తులు కోల్పోయినవారికి ప్రత్యామ్నాయంగా పనులు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని అభ్యర్థించారు.

సామర్లకోట

ఇటీవల సామర్లకోటలో శాసన సభ్యులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతను స్వర్ణకారుల మహా జనసభ జరిగింది.

శ్రీయుతులు రావు భావన్న (ఎం.ఎల్.ఎ.) పెనుమోతు సూర్యనారాయణ (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు), పోతుల గున్నేశ్వరరావు, దర్బా రాంపా, నందూరి విజయభాస్కరరావు, గానాల రాధాకృష్ణయ్య, పెంట కన్నసత్యనారాయణమూర్తి మొదలగు వారు స్వర్ణకారుల దుర్భర పరిస్థితిని గురించి ప్రసంగించారు.

సభలో స్వర్ణకారుల పరిస్థితిని వివరిస్తూ అనేక తీర్మానాలు చేయబడ్డాయి.

నూజివీడు

నూజివీడుతాలూకాస్వర్ణకారుల సంఘంవారు స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో 15 వ తేదీన సభ జరిపారు.

శ్రీ మేకా విద్యుత్ కుమార్ అప్పారావు సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. వీరాచారి సభలో ప్రసంగించారు.

అంబాజీపేట

అంబాజీపేట స్వర్ణకారులు 14 వ తేదీన శ్రీ గురజాపు విశ్వేశ్వరరావు అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర సంఘం ఆదేశానుసారం మూడు రోజులపాటు హర్తాళ్ జరపడానికి నిర్ణయించి, ఆ నాటి నుంచి హర్తాళ్ ప్రారంభించారు.

వృత్తి కోల్పోయి, మరో జీవనోపాధి లేని స్వర్ణకారులకు ఇతర వృత్తులు కల్పించాలని, తాత్కాలిక ఆర్థిక సహాయం చేయాలని సభలో తీర్మానించారు.

మహబూబాబాద్

ఇక్కడ స్వర్ణకారుల సభ శ్రీ పల్లి పిత్రయ్య అధ్యక్షతను శ్రీ వేణు గోపాలస్వామి వారి ఆలయంలో ఇటీవల జరిగింది.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు వేరే ఉపాధులు కల్పించాలని, తాత్కాలిక ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు పట్టణంలో ప్రదర్శన జరిపారు.

ఏలూరు

బంగారం కంట్రోల్ నిబంధనలవల్ల బంగారం వ్యాపారులకు కలిగిన ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చేందుకు, స్వర్ణకారులు జీవనోపాధి జరుగక పడుతున్న ఇక్కట్లకు సానుభూతి సూచకంగా ఆంధ్రప్రదేశ్ బంగారు, వెండినగల డైమండ్స్ వర్తక సంఘంవారి ఆదేశానుసారం 14, 15, 16 తేదీలలో ఏలూరులోని బంగారు వర్తకులు తమ షాపులను మూసివేశారు.

నంద్యాల

నంద్యాల శిల్పబ్రాహ్మణ బంగారు పనివారి సంఘం, బంగారునగల వర్తకుల సంఘం వారు మూడురోజులు అంగళ్ళు మూసివేసి హర్తాళ్ చేశారు.

ఈ సందర్భంలో పట్టణంలోని ముఖ్య వీధులగుండా పూరేగింపుజరిపి, స్థానిక వ్యాయామ మండలిలో బహిరంగసభ జరిపారు.

శ్రీ ఆత్మకూరు నాగభూషణంశెట్టి (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు ప్రసంగిస్తూ బంగారు నియంత్రణ చట్టంవల్ల బంగారు వ్యాపారస్తులు స్వర్ణకారులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను వివరిస్తూ ప్రభుత్వంవారికి సౌధ్యమైనంతలో త్వరలో జీవనోపాధి చూపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

హెడ్ మాస్టర్స్ వేతనాలు

పునర్వ్యవస్థీకరించాలని కృష్ణా జిల్లా సంఘం, టీచర్స్ గిల్డ్ అధ్యక్షుల అభ్యర్థన

గన్నవరం, మార్చి 19 — కృష్ణా జిల్లా టీచర్స్ గిల్డ్ అధ్యక్షులు శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, కృష్ణా జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. వి. సుబ్బారావుగారలు ఈ నెల 15 వ తేదీన విజయవాడలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎన్. వేణుగోపాల్ నాయుడును కలుసుకొని మెమొరాండం సమర్పించారు.

నెకండరీ పాఠశాల, ఉన్నత నెకండరీ పాఠశాల హెడ్ మాస్టర్స్ పదవులను దశలవారీగా ప్రొవెన్షలైజ్ చేయాలని, కళాశాల అధ్యాపకుల వేతనాలకు సమానంగా హెడ్ మాస్టర్స్ వేతనాలను పునర్వ్యవస్థీకరించాలని అనుభవం గల హెడ్‌మాస్టర్‌ను జిల్లా వయస్తు ఉప కార్యదర్శులుగా ప్రమోషన్ యివ్వాలని, అత్యయిక పరిస్థితివల్ల హైస్కూల్స్‌ను హైయర్ నెకండరీ స్కూల్స్‌గా మార్చడాన్ని నిలుపుదల చేయరాదని వారు ఆ మెమొరాండంలో కోరారు.

పాఠశాలలకు శాస్త్రీయ పరికరాలను సరఫరా చేయాలని, పాఠ్య పుస్తకాలను వేసవిలోనే విక్రయించాలని వాచర్స్ గార్డెనర్స్ జీతాలు రివైజ్ చేయాలని కూడా వీరు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

కూచిపూడిలో బాల నాట్యతారలకు సన్మానం

కూచిపూడి, మార్చి 19— కృష్ణాజిల్లా కూచిపూడిలోని శ్రీకాచులింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భరతనాట్య ప్రదర్శన లిప్సిన బందరు కాకర్లమూరి సోదరీమణులు కుమారి శాయిలీల, కుమారి కమలలకు మూరిలను. శ్రీయుతులు మేకా కోటేశ్వరరావు, ఆళ్ల వీరరాఘవయ్య, జోళ్ళుల శివప్రసాదరావు, కాపూరి మాధవశర్మగార్లు వివిధ నాట్య ప్రదర్శన భంగిమలను ప్రశంసిస్తూ ప్రసంగించి బాలికలకు రజతపాత్రలను బహూకరించారు.

దేవాలయ ధర్మకర్త శ్రీ పసుమర్తి సుబ్రహ్మణ్యం ఈ సన్మానసభకు అధ్యక్షత వహించి రజతపాత్రలు బహూకరించారు. శ్రీ జోళ్ళుల శ్రీ హరిప్రసాదరావు వందన సమర్పణగావించారు.

కందుకూరు తాలూకా నాట్యకళా మండలి

కందుకూరు, మార్చి 19— కందుకూరు తాలూకా నాట్యకళా మండలి సభ్యులు 15 వ తేదీన సమావేశమై, శ్రీ పైడిపాటి నారాయణరావు రాజీనామా యిచ్చిన కారణంగా, శ్రీ నంద మార్కండేయశర్మ (మార్కండేయ నాట్యమండలి స్థాపకులు) గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

వయోవృద్ధులైన శ్రీ మార్కండేయ శర్మగారిని ఘనంగా సన్మానించడానికి తీర్మానించారు. జాతీయ రక్షణనిధి సహాయార్థం ఒక నాటకం ప్రదర్శించ దానికి కూడా తీర్మానించారు.

శ్రీ వల్లెగొండ సదాశివ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రణాళికామంత్రి శ్రీ చెన్నారెడ్డికి రామన్నపేట మున్సిపాలిటీ విజ్ఞప్తి

నల్గొండ, మార్చి 19—రామన్నపేట పట్టణ పురపాలకసంఘం ఈనెల 14 వ తేదీన ప్రణాళికామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి పౌరసన్మానం చేసింది.

తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి ఈ సభకు అధ్యక్షత వహించారు.

పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ ఇక్బాల్ మంత్రికి సన్మానపత్రం సమర్పిస్తూ, కొమ్మాయిగూడెంను మున్సిపల్ ప్రాంతంలో చేర్చాలని అభ్యర్థించారు.

పట్టణ ప్రాంతంలో వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు అనుమతించాలని కూడా ఆయన కోరారు. డాక్టర్ చెన్నారెడ్డి తనకు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ, విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు మూడవ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను అరుకోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడినట్టు తెలియజేశారు.

రామన్నపేట పంచాయతీ సమితికి ఎప్రిల్ మొదటి వారంలో ఎన్నికలు జరుగగలవని ఆయన ప్రకటిస్తూ, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి రక్షణ నిధి నిమిత్తం 18,377 రూపాయల వర్తమానం సమర్పించారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. రామలింగారెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు అల్లుని మృతి

అంబాజీపేట, మార్చి 19—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీ మాతెన వెంకట సూర్యసుబ్బరాజుగారి అల్లుడు శ్రీ డి. ఆర్. యం బాపిరాజు ఈనెల 9వ తేదీ రాత్రి వాషింగ్టన్‌లోని జార్జిటౌన్ యూనివర్సిటీ ఆస్పత్రిలో కన్నుమూశారు. ఈయన వయస్సు 28 సంవత్సరాలు. ఇటీవలనే ఎం. ఎస్ సి. పూర్తిచేసి ఉన్నత విద్యకై అమెరికా వెళ్ళారు. ఈయన కొంతకాలంగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు.

గుండె ఆపరేషన్ ఆరవ తేదీన జరిగింది. సుమారు రెండు సంవత్సరాల క్రితమే వారికి శ్రీ సుబ్బరాజు జ్యేష్ఠకుమార్తెతో వివాహమయింది. అల్లుని మరణవార్త వినగానే శ్రీ సుబ్బరాజు హైదరాబాదునుంచి స్వగ్రామమైన కొత్తపేట వచ్చారు. కొత్తపేట వచ్చేముందు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు శ్రీ సుబ్బరాజుకు సానుభూతి తెలియజేశారు.

ఆకాశవాణి

గురువారం, మార్చి 21

(శక 1884 ఫాల్గుణ 30)

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషాలు, 7-20 నవతరంగిణి : కబంద కార్యక్రమం, 7-30 ఎస్. కల్యాణరామన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 కె. కృష్ణన్ : వేణువు, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 కె. కృష్ణన్ : వేణువు, 1-30 భారతదేశం-చైనా భూతం, దూరకం, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుంచి రిలే), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 వాద్య సంగీతం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ - కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రమత్తాకాశం, 7-30 లలిత సంగీతం, 7-45 సుబద్ధ సంగీతం - ద్వారం వెంకటస్వామి నాయుడు : వయొలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 విజయవాడ పలె, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి పలె, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-30 హైదరాబాద్ బి పలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుంచి రిలే), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ఎస్. ఎ. మహ్మద్‌కర్ : హయాల్, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 విజయవాడ పలె, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

39.42 మీ. (8,360 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పలె, 8-00 హైదరాబాద్ ఎ పలె, మ॥ 12-30 హైదరాబాద్ ఎ పలె, 1-00 టి ఎల్. ప్రసూనాంబ, 1-30 హైదరాబాద్ ఎ పలె, 2-00 టి.ఎల్ ప్రసూనాంబ, సా॥ 6-00 హైదరాబాద్ ఎ పలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జరుగుతూన్న సంఘటనలు, 7-45 హైదరాబాద్ ఎ పలె, 9-30 హైదరాబాద్ ఎ పలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం, 7-35 కుంద్రకుడి ఎస్. శారద : వయొలిన్, 8-00 మధురగీతం, మ॥ 1-00 మహిళా మండలి, 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి, సా॥ 5-30 కె. ఎల్. జగన్నాథం : నాదస్వరం, 8-15 గీతమంజరి, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 9-00 నెల్లై టి. వి. కృష్ణమూర్తి 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

మద్రాస్ - బి

60.98 మీ. (4,920 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ పలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 1-00 కదంబం, 1-30 ఆంగ్లమునవార్తలు, 1-40 గీతమంజరి 1-50 తెలుగులో వార్తలు, 2-00 మధుర గీతం. సా॥ 6-00 ఆంగ్లమున వార్తలు 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-35 టి. రుక్మిణి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 సా

చైనా, పాకిస్తాన్‌ల వల్ల దేశ రక్షణకు ప్రమాదం

వాటిల్లినదని లోకసభలో విదేశాంగ శాఖ పద్దులపై చర్చలో పలువురి హెచ్చరిక

ఇండియా అలీన విధానానికి పెక్కుమంది సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 19 — లోకసభలో విదేశాంగ వ్యవహారాల శాఖ బడ్జెట్టు పద్దులపై చర్చ సందర్భంలో దేశ భద్రతకు చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఏర్పడిన ప్రమాదం గురించి సభ్యులు తీవ్రంగా హెచ్చరించారు.

ఇండియా మౌలిక విధానాలను త్యాగం చేయడం ద్వారా పాకిస్తాన్‌తో ఒప్పందం కుదుర్చుకొనరాదని సభ్యులు కోరారు. కలకత్తా సంభాషణల సందర్భంలో చైనాతో పాకిస్తాన్ పరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకొనడాన్ని సభ్యులు తీవ్రంగా ఖండించారు ఈ ఒప్పందం అంతర్జాతీయ సూత్రాలకు, సంప్రదాయాలకు విరుద్ధమని వారు విశేషంగా విమర్శించారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా తిరస్కరించడంవల్ల దేశ రక్షణ వ్యవస్థను బలీయం చేసుకొనవలసిన అవసరం పెరిగిందని సభ్యులు పేర్కొన్నారు.

విదేశాలలో ప్రచారాన్ని విస్తృతం చేయాలని సభ్యులు కోరారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ఎక్కువ మంది సభ్యులు బలపరిచారు.

హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేపాల్ పర్యటనను సభ్యులు బలపరిచారు. నేపాల్, భూటాన్, సిక్కింలతో సంబంధాలను బలపరచుకొనడానికి కృషి కొనసాగించాలని సభ్యులు కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలనుంచి ఎక్కువ సహాయం తీసుకోవాలని స్వతంత్రపార్టీ చేస్తున్న వాదనను విమర్శించారు.

అలీన విధానాన్ని శ్రీ ఆర్. కె. బదేల్కార్ (కాంగ్రెస్-మహారాష్ట్ర) గట్టిగా సమర్థించారు. ఇండియా రక్షణకు విదేశాలపై పూర్తిగా ఆధారపడాలనడం దేశానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

శ్రీమతి గాయత్రీదేవి (స్వతంత్ర-రాజస్థాన్) మాట్లాడుతూ అలీన విధానాన్ని విడనాడాలని కోరారు. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలతో ఇండియా చేతులు కలపాలని ఆమె అన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని మాత్రమే ప్రజలు ఆమోదించగలరని శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెస్-పంజాబ్) పేర్కొన్నారు. ఈ విధానం దేశ సంప్రదాయాలకు, స్వాతంత్ర్య పోరాటానికి తగినట్టుగా వున్నదని ఆయన ఉద్ఘాటించారు.

సరిహద్దు పోరాటంలో కొన్ని అపజయాలు సంభవించినప్పటికీ ఇండియా విధానాలవల్ల ఆఫ్రో-ఆసియా రాజ్యాలనుంచి చైనాను "వెలివేసినట్టు" వస్తున్న వాదనలు ఒట్టి మోసమని శ్రీ నాథ్‌పాయి (పి.ఎస్.పి మహారాష్ట్ర), పేర్కొంటూ దానికి విరుద్ధంగా ఆఫ్రో-ఆసియారాజ్యాలనుంచి ఇండియామీద వెలివేయబడిందని ఆయన చెప్పారు.

చైనా, రష్యా విభేదాల నుంచి ఇండియా లాభం పొందగలదను కొనడం ఇండియా నాయకుల రాజనీతిజ్ఞత రాహిత్యాన్ని అవిపే కాన్ని మాత్రమే తెలియజేస్తున్నదని ఆయన అన్నారు.

నేపాల్‌లో హోంమంత్రి పర్యటన విజయవంతమైనదని ఆయన అన్నారు. ఈ విషయంలో ఆయన అద్భుతమైన పాత్ర నిర్వహించారని శ్రీ నాథ్‌పాయి ప్రశంసించారు.

"ప్రధాని నెహ్రూ విధానాలను ప్రజలు సమర్థించాలి"

చైనా దురాక్రమణను ఎదుర్కొనడంలో ప్రధాని నెహ్రూ చేస్తున్న కృషి ని ప్రజలందరూ బలపరచాలని శ్రీ బకీర్ అలీ మీర్జా (కాంగ్రెస్-ఆంధ్ర) విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో ప్రస్తుతం జరుపుతున్న సంభాషణల ఫలితంగా ఒప్పందం కుదురుతుందని ప్రభుత్వం గట్టిగా అభిప్రాయ పడుతున్నదా అని శ్రీ టి. కె. చౌధురి (ఆర్. ఎస్. పి) ప్రశ్నించారు.

ఈ పరీక్ష సమయంలోకూడా ప్రభుత్వం అలీన విధానాన్ని అవలంబించడం ప్రశంసనీయమని శ్రీ రవీంద్రవర్మ (కాంగ్రెస్-కేరళ) అన్నారు.

ఇండో-నేపాల్ సంబంధాలు

ఇండియా, నేపాల్ దేశాలమధ్య స్నేహ సంబంధాలు పెంపొంచ వలసిన అవసరం కలదని శ్రీ టి. మనేన్ (కాంగ్రెస్-పశ్చిమ బెంగాల్) పేర్కొన్నారు.

భూటాన్, సిక్కింల విషయంలో భూటాన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకొనే నిమిత్తం సంప్రతింపులను జరపడానికిగల అవకాశాలను పరిశీలించాలని ఆయన సూచించారు.

అలీన విధానం వల్ల ఇండియాకు లాభం చేకూరిందని శ్రీ హెచ్. సి. హెడా (కాంగ్రెస్-ఆంధ్ర) ప్రశంసించారు. చైనావారు దాడి చేయడం ద్వారా ఇండియాను పాశ్చాత్య కూటంలో చేర్చాలని యోచించారు కాని విఫలులైనారని ఆయన ఉద్ఘాటించారు.



కేంద్ర విద్యాశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి మొన్న మైసూర్‌లో మరొక కొత్త కాలేజీకి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. సభకు అధ్యక్షత వహించిన మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయర్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు

తణుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుని సస్పెన్షన్

గత ఎన్నికలలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందుకు పి. సి. సి. అధ్యక్షుని చర్య

హైదరాబాద్, మార్చి 19 — గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు, ఎన్నికల ట్రిబ్యునల్‌ముందు ప్రతిపక్ష అభ్యర్థికి అనుకూలంగా సాక్ష్య మిచ్చినందుకు, తణుకు నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసి నందుకుగాను పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తోట సుబ్బారావును ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పార్టీనుంచి సస్పెండ్ చేశారు.

తనను పార్టీనుంచి ఎందుకు తొలగించారో తెలియ జేయవలసిందిగా శ్రీ సుబ్బారావు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నోటీసు జారీ చేశారు.

గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకు మహబూబ్‌నగర్ జిల్లా జడశర్లకు చెందిన శ్రీ ఎం. గుండప్పను కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు పార్టీనుంచి సస్పెండ్ చేశారు. శ్రీ గుండప్పను జడశర్ల శాసన సభా నియోజక వర్గంలో ప్రతిపక్ష అభ్యర్థికి కౌంటింగ్ ఏజంటుగా పనిచేసినందుకు సస్పెండ్ చేశారు.

శ్రీశైలం దేవస్థానం బస్సులు

జాతీయకరణ నుంచి మినహాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 19 — వచ్చే నెలలో కర్నూలుజిల్లాలో అమలు పరచనున్న బస్సుల జాతీయకరణ పథకంనుంచి శ్రీశైల దేవస్థానం బస్సులు మినహాయించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ శాసనసభ్యులు శ్రీయుతులు టి. కె. ఆర్. శర్మ, పి. వెంకట కృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రం సమర్పించారు

శ్రీశైలం దేవస్థానంవారు ఆరుమాసాలలో పడిబస్సులు నడుపుతున్నారని వాటిని ప్రభుత్వం వచ్చేనెలనుంచి తీసుకొనడానికి నిర్ణయించిందని వారు అందులో వివరించారు. ప్రభుత్వంతీసుకొనే ఈచర్యవల్లదేవస్థానానికి వచ్చే ఆదాయంలో 80 శాతం దెబ్బతింటుందని వారు వివరించారు.

సహకార ఉద్యమం ప్రయోజనాల దృష్ట్యా, కర్నూలు జిల్లా కోఆపరేటివ్ మోటారు ట్రాన్స్‌పోర్ట్ సొసైటీ, నడుపుతున్న బస్సు రూట్లను కూడా ప్రభుత్వం తీసుకోరాదని వారు అర్థించారు.

ఈ రెండు సంస్థలనూ జాతీయకరణ పథకంనుంచి మినహాయించాలని రోడ్ రవాణా సంస్థకు సలహా యివ్వవలసిందిగా వారు ముఖ్యమంత్రిని అర్థించారు.

నేతాజీ జ్ఞాపకార్థం తపాలా బిళ్లలు

వచ్చే ఏడాది జన్మదినోత్సవ సందర్భంలో విడుదలచేస్తారని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19 — నేతాజీ సుబాస్ చంద్రబోస్ సంస్మరణార్థం వచ్చే ఏడాది ఆయన జన్మదినోత్సవం సందర్భంలో తపాలా బిళ్లలు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. నేతాజీ జన్మదినోత్సవం 1964 జనవరి 23 వ తేదీన అయిందని, కేంద్ర రవాణా, రహదార్ల శాఖ ఉపమంత్రి శ్రీ వి. భగవతి నేడు లోకసభలో శ్రీ ఎస్ హన్సదా ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, మార్చి 18 — శ్రీ వి. అప్పారావుకు 42 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ సి. సీతారామయ్యను డిప్యూటేషన్ నుంచి వచ్చాక తిరిగి ఏలూరులో అగ్రికల్చరల్ ఇంజినీర్ (ఐ. ఎ. డి. పి.)గా నియమించారు.

శ్రీ ఎం. జి. వసంతరావును దావణ్ణ వ్యవసాయ కళాశాలలో రూరల్ సోషియాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీ చేశారు.

శ్రీ ఎన్. హెచ్. వి. కృష్ణమూర్తి తిరిగి ఉత్తర్వులు అందే వరకు రాజేంద్రనగర్ పబ్లిక్ అసిస్టెంట్ అడవిపు బాధ్యతలు నిర్వహిస్తారు.

శ్రీ వి. ఎల్. ఎన్ శాస్త్రికి 21 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఆర్. రామేశ్వరరావుకు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ కె. చంద్రయ్యను ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమించారు.

శ్రీ ఎస్. ఎ. తేజీగ్‌ను ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమించారు.

శ్రీ డి. విష్ణుమూర్తిని హైదరాబాద్ నగర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్‌లో అసిస్టెంట్ పోలీస్ కమిషనరీగా నియమించారు

శ్రీ ధరణీధర్ పెర్షాద్‌ను సెలవునుంచి వచ్చాక హైదరాబాద్ నగర పోలీస్ స్పెషల్ బ్రాంచిలో అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు.

శ్రీ జి. జి. మొహిద్దీన్‌కు 27 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఎస్. వెంకట్రామయ్యను శిక్షణపూర్తి అయిన తరువాత రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా గుంటూరులో నియమించారు

శ్రీ యస్. సుబ్బారాయుడును కృష్ణాజిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్‌గా నియమించారు.

డాక్టరు ఇబ్రహీం అలీఖాన్‌ను జిల్లా వైద్యాధికారిగా వరంగల్‌లో నియమించారు

డాక్టర్ సి శేషగిరిరావును రాజమండ్రి హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించారు.

శ్రీ డి. హెచ్. పురుషోత్తమరావుకు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఎం. వి. గోపాలకృష్ణమూర్తిని మండపేట మునిసిపల్ కమీషనర్‌గా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేశారు.

శ్రీ ఎన్. ఎస్. రామకృష్ణారావును మండపేట మునిసిపల్ కమిషనర్‌గా తాత్కాలికంగా నియమించారు.

శ్రీమతి ఎం. ఎస్. తిలక్‌ను సెలవు నుంచి వచ్చాక తిరిగి కర్నూలులో కె. వి. ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా నియమించారు.

డాక్టర్ ఎస్. గోపాలకృష్ణమూర్తికి 73 రోజులు సెలవు మంజూరు చేశారు ఆయనను 1963 సెప్టెంబర్ 26 వ తేదీన పదవీ విరమణ చేయడానికి అనుమతించారు.

మహమ్మద్ ఎస్. యాసిన్ ఆల్వీని హుజూరాబాద్‌లోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ ఎం. అబ్దుల్ హాయిని మిర్యాలగూడలోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ అబ్దుల్ సుబాన్ సుబావానీని మహబూబాబాద్ ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ మహమ్మద్ రహ్మతుల్లాను వరంగల్‌లోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా నియమించారు.

శ్రీ ఎస్. ఎం. సాలెహషావిని సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ మహమ్మద్ హుస్సేన్‌ను సూర్యాపేటలోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్‌స్కూల్ ప్రధానోపాధ్యాయుడుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ సయ్యద్ అబ్దుల్ జబ్బార్‌ను జగత్యాలలోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయుడుగా నియమించారు.

శ్రీ అబ్దుల్ రహీంఖాన్‌ను ఆర్మూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీమతి ఎం. శ్రీకాంతంను నిజామాబాద్‌లోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయినిగా బదిలీ చేశారు.

శ్రీ ఆర్. కె. కిషన్‌ను సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఆపరేషన్)గా విజయవాడలో నియమించారు.

శ్రీ వి. రామసుందరమూర్తికి ఏప్రిల్ 15 వ తేదీవరకు సెలవు పొడిగించుకోవడానికి అనుమతించారు.

శ్రీ బి. నరసింహులును సెలవునుంచి వచ్చాక మంచిర్యాలలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్)గా నియమించారు.

శ్రీ కె. దస్తగిరిని అనంతపురం జిల్లాలో సెంట్రల్ క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ సి. హెచ్. గోపాలకృష్ణమూర్తి జిల్లా ట్రజరీ ఆఫీసర్‌గా శ్రీకాకుళంలో నియమించారు,

శ్రీ ఎ. ఎస్. కన్నప్పన్‌ను జిల్లా ట్రజరీ ఆఫీసర్‌గా చిత్తూరు బదిలీ చేశారు.

శ్రీ మహమ్మద్ హబీబుల్లాకు పది రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ జి. ఎ. నాయుడుకు 30 రోజులు సెలవు అనుమతించారు.

శ్రీ ఇ. సంపత్ రావుకు మార్చి 21 వ తేదీవరకు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఎ. ఎస్. బాలరాజ్ మొదలియార్‌కు మార్చి 20 వ తేదీవరకు సెలవు మంజూరు చేశారు.

నల్గొండ జిల్లాలో స్కూలు భవనాల నిర్మాణం

రు. 4. లక్షలు కేటాయించినట్టు జిల్లా పరిషత్ అధ్యక్షుని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్గొండ మార్చి 19 — నల్గొండజిల్లాలో ఉన్నత పాఠశాల, మాధ్యమిక పాఠశాల భవనాల నిర్మాణానికి, తెలంగాణ ప్రాంతీయ సంఘం, తన డిజర్వ్‌నిధులనుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసిందని నల్గొండ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి చెప్పారు.

శ్రీ రెడ్డి విద్యాస్థాయీసంఘ సమావేశములో ప్రసంగిస్తూ 25 శాతం ప్రజల విరాళాలతో యీ భవనాలు నిర్మించబడతాయని అన్నారు.

జిల్లాలో సిటిసరఫరా పథకాలకు ప్రభుత్వం 5,83,000 రూపాయలు కేటాయించిందని ఆయన వెల్లడించారు. ఇందులో 95 వేల రూపాయలు పాఠశాల్య, సిటిసరఫరా పథకానికి వ్యయం చేయబడుతుంది. మిగిలిన మొత్తం మంచినీటి బావుల నిర్మాణానికి వ్యయంచేస్తారు ప్రతిగ్రామానికి కనీసం ఒక మంచినీటి బావి నిర్మిస్తారు.

రాజమండ్రిలో టెలిఫోన్ తీగల స్వాధీనం

పోలీసుల దర్యాప్తు

(ఆంధ్రజ్యోతి విలేకరి)

రాజమండ్రి, మార్చి 19 — స్థానిక ఇత్తడి రాగి వర్తకుల వద్ద పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం వరహాలరాజు ఇటీవల ఇక్కడ దొంగిలించబడిన టెలిఫోన్, ఎలక్ట్రిక్ తీగలను అనుమానంపై 76 కి.జి 154 కి.జి 430 గ్రాములు తీగలను స్వాధీన పరచుకొన్నారు. దర్యాప్తు జరుగుతుంది.

శ్రీ దంటు భాస్కరరావు ఎన్నిక వివాదం

ఏప్రిల్ రెండవ తేదీన హైకోర్టు విచారణ

కాకినాడ మార్చి 19 — కాకినాడ నియోజకవర్గ నుంచి ఎన్నికయిన శ్రీ దంటు భాస్కరరావు ఎన్నిక చెల్లనేరదని ఇటీవల ఎన్నికల ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలు ఏప్రిల్ రెండవ తేదీన విచారణకు వస్తుంది.

శ్రీ దంటు భాస్కరరావు తరపున మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యాయవాదిగా వ్యవహరిస్తారు.

ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు సహాయకులుగా పని చేస్తారు.

విజయనగరంలో శ్రీ అక్కినేని అభినందన సభ

నూరు చిత్రాలలో నటించడం పూర్తిఅయిన సందర్భంలో

విజయనగరం, మార్చి 19 — ప్రఖ్యాత సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నూరు చిత్రాలలో నటించడం పూర్తి అయిన సందర్భంలో సినీ ప్రేక్షకులు, ఇతర కళాకారులు పదవ తేదీన ఇక్కడ ఒక అభినందన సభ ఏర్పాటు చేశారు.

స్థానిక హరిజన ఆమెచ్యూర్స్ ఆధ్వర్యాన జరిగిన ఈ సభలో శ్రీ ఎ. ఎ. ఆర్ మూర్తి, శ్రీ నాగేశ్వరరావుగారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

సభకు శ్రీ జి. టి. నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జి. ఎ. స్వామి, పి.ఎం ఎం. దాసు, తదితరులు శ్రీ అక్కినేని గుణగుణాలను, నటనా కౌశల్యాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ఖమ్మం, మార్చి 19 — స్థానిక శ్రీమతి వైష్ణవ మహిళా మండలి ఆధ్వర్యాన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో శ్రీ లక్ష్మీజయంతి ఉత్సవాల సందర్భంలో శ్రీ లంకా సత్యనారాయణశాస్త్రి దత్త పారాయణ నిర్వహించారు.

పూరిని గ్రామంలో హత్య

ముద్దాయికి అయిదు ఏండ్ల శిక్ష

నెల్లూరు, మార్చి 19 — హత్యా నేరంపై నెల్లూరు తాలూకా పూరిని గ్రామానికి చెందిన బుద్దయ్య అనే అల్లా ఓబయ్యను నెల్లూరు అడిషనల్ సెషన్ జడ్జి శ్రీ బి. శ్రీనివాసరావు అయిదు సంవత్సరాల కఠిన శిక్షణ విధిస్తూ తీర్పు నిచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బుద్దయ్య అనే అల్లా ఓబయ్య, తన చిన తమ్ముడైన అల్లా సుబ్బారాయుడ్ని గత నవంబర్ పద కొండవ తేదీన కొడవలి హత్య చేశాడని ఆరోపించారు.

ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. రామసుబ్బారెడ్డి, ముద్దాయి తరపున శ్రీ ఎం. పి. కృష్ణారెడ్డి, శ్రీ ఎ. జగన్మోహనరెడ్డి న్యాయవాదులుగా వ్యవహరించారు.

భారత భూభాగంలోకి 200 మంది పాక్ దుండగుల ప్రవేశం

— కరీంగంజ్ ప్రాంతంలో సంఘటన

కరీంగంజ్, మార్చి 19 — కొంతమంది తూర్పు పాకిస్తాన్ సైనికుల తోడ్పాటుతో, రెండు వందల మంది సాయుధులైన పాకిస్తానీయులు నిన్న భారత భూభాగంలోనికి చొచ్చుకొనివచ్చి, ఇక్కడకు 45 కిలో మీటర్ల దూరంలో వున్న లత్తిలా ప్రాంతంలో వ్యవసాయపు పనులు చేసుకొంటున్న 25 మంది రైతులకు ఆటంకం కలిగించినట్టు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ ప్రాంతం పాకిస్తాన్‌కు చెందినదిగా వ్యవసాయదారులకు వీరు తెలియజేశారని, సంఘర్షణ జరుగకుండా చేసే ఉద్దేశ్యంతో భారతీయులు క్షేత్రాన్ని వదలి వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

కరీంగంజ్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్, సబ్ డివిజనల్ ఆఫీసర్‌తో సహా కచార్ జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దర్యాప్తు జరపడానికి ఆ ప్రాంతానికి వెళ్ళారు.

ఉపఎన్నికల దృష్ట్యా డిటెన్యూల విడుదల

రాష్ట్ర ప్రభుత్వానికి కమ్యూనిస్టునాయకుల అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 19 — వచ్చే నెలలో రాష్ట్రంలో జరిగే రెండు ఉపఎన్నికలలోను పాల్గొనేందుకు అవకాశం కల్పించేందుకు, కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలని, శాసన సభలోని ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవి, ఉపనాయకుడు శ్రీ కె. యల్. నరసింహారావు నిన్న ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

ఐదేళ్ల, జగత్యాల శాసన సభ నియోజకవర్గాలకు ఏప్రిల్ నెలలో ఉపఎన్నికలు జరుగుతాయి.

రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలకు అన్ని సౌకర్యాలు కలుగజేయడం ద్వారా ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహింపబడుతాయని తాము విశ్వసిస్తున్నామని కమ్యూనిస్టు నాయకులు తమ ప్రకటనలో వివరించారు. అందుకు ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలని వారు అభ్యర్థించారు.

1961 ప్రారంభం నుంచి 1962 సెప్టెంబర్ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 6680 ఆత్మహత్యలు జరిగినట్టు ఆరోగ్య మంత్రి శ్రీ భక్త సత్యం రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

వారి చూపుల్లో కనుపించే మెప్పుదలను గమనించారా

వాళ్ళు కూడా ఒక హెర్క్యులిస్‌ను సొంతం అవ్వడం కళ్లారా ఎంతగా కోరుకుంటున్నారో. వారి డబ్బు కొనగలిగిన అత్యుత్తమమైన సైకిలు హెర్క్యులిస్ సైకిలేనని 134 దేశాలైన పిదప దేశాలలోని ప్రజలకు వారి పిల్లలకూడా బాగా తెలుసు. ప్రపంచమందలి ఛారీ సైకిలు నిర్మాణ సంస్థల సాంకేతిక పరిజ్ఞానము అనుభవము ఇండియాలోని టి. ఐ. సైకిల్ ఫ్యాక్టరీనుంచి వెలువడు ప్రతి హెర్క్యులిస్ సైకిలు నిర్మాణమందు యిమిడియున్నవి.

హెర్క్యులిస్ సైకిల్ కంటె ఎక్కువైనది జీవితంలో ప్రాణమిత్రుడు

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా అంబత్తూరు - మద్రాసు

తప్పిపోయినాడు



నా కుమారుడు మదుసూదనరావు, 14-3-63 వ తేదీన యింటి నుండి వెళ్ళిపోయినాడు. వయస్సు 20 సం॥ ఎత్తు 5½ అ. రంగు ఎరుపు. పన్ను మీద పన్ను. గుర్తించి తీసుకొనివచ్చినవారికి రు. 25 బహుమతి యివ్వగలను. అడ్రసు: పాటిబండ్ల బొర్రయ్య, తూర్పు మాధవరం, కూనవరాజు వరప పోస్టు, కృష్ణా జిల్లా.

శ్రీ కనకదుర్గా కళాసమితి (రిజిష్టర్డ్) విజయవాడ

సమితి సర్వసభ్య సమావేశం ది 31-3-1963 ఆదివారం ఉదయం 8.30 గంటలకు గవర్నరుపేట శ్రీ రామమోహన లైబ్రరీ హాలులో జరుగును. గౌన సభ్యులెల్లరు రా ప్రార్థన.

ఎజెండా: (1) 31-12-1962తో అంతమైన సంవత్సరపు ఆదాయ వ్యయముల పట్టిక నామోదించుట.

(2) సమితి నిబంధనలను సవరించుటకు శ్రీ ఎ. వీరరావుగారిచే ప్రతిపాదింపబడి శ్రీ పి. వి. జి. తిలక్‌గారిచే బలపరచబడిన ఈ దిగువ తీర్మానమును తర్కించుట.

"సమితి కార్యకలాపాలు సమర్థవంతంగా శ్వదివగతిని నెరవేరటానికి మేనేజింగ్ కమిటీ సభ్యత్వాన్ని అరుగురు సభ్యులకు (ఆఫీస్ బేరర్లుకాక) పరిమితం చేస్తూ, ఒక ఉపాధ్యక్షుని తగ్గించుటకు నిబంధనలను సవరించుచూ తీర్మానించుట మైనది."

(3) మూతన కార్యనిర్వాహక వర్గము నెన్నుకొనుట.

(4) సభ్యులు ప్రవేశపెట్టు తీర్మానములు.

(5) కార్యదర్శి ప్రవేశపెట్టు ఇతర విషయములు.

(సం) డి. కృష్ణమూర్తి,
గౌ॥ కార్యదర్శి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Maria Venkateswara Rao